నవతెలంగాణ

మెదక్

1

ఆదివారం | 01 డిసెంబర్ 2024 | www.navatelangana.com

మతోన్మాదం-సవాళ్లు...రాజ్యాంగ హక్కుల పరిరక్షణపై సెమినార్

సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు హాజరు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలో జనవరి 25వ తేది నుంచి 28 వరకు నిర్వహించనున్న సీపీఐఎం రాష్ట్ర నాల్గో మహాసభల సందర్భంగా ఆదివారం కేవీల్ కిషన్ భవన్‌లో "మతోన్మాదం-సవాళ్లు...రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సెమినార్‌కు సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో మతం పేరిట రాజకీయాలు చేస్తూ దేశ సమైక్యత, సమగ్రతలను దెబ్బతీస్తున్న బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని హరిస్తూ మనుధర్మ శాస్త్రాన్ని అమల్లోకి తీసుకురావాలనే కుట్రల్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. సెమినార్‌కు పార్టీ శ్రేణులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

భూములు తీసుకోవద్దని నిమ్జ్ రైతుల వినతి

నవతెలంగాణ-ఝరాసంగం



నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్) ప్రాజెక్టు కింద తమ భూములు తీసుకోవద్దని ఎల్గోయి గ్రామ రైతులు జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్‌కు శనివారం వినతి పత్రాన్ని అందించారు. ఈ పాజెక్టు కింద తమ గ్రామం నుండి ఇప్పటికే ప్రభుత్వ పట్టా భూమి కలిపి విస్తీర్ణం 1792 ఎకరాలను ప్రభుత్వం సేకరించిందని ఇక మిగిలిన 575 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తే తాము పూర్తిగా జీవనాధారం కోల్పోయి రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ భూములన్ని ఏడాదికి మూడు పంటలు పండేవి అన్నారు. ప్రస్తుతం ఈ భూమికి సంబంధించి ప్రాజెక్టు యొక్క డీపీఆర్ నుండి తొలగించే విధంగా పార్లమెంటులో తమ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వినిపియ్యాలని వినతిలో పేర్కొన్నారు.



ప్రజల పక్షాన.. సీపీఐఎం పోరాటాలు



- రైతులు, గ్రామీణ పేదల సమస్యపై ఉద్యమాలు
- సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన పోరాటాలు
- చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన పోరులో క్రియాశీల పాత్ర
- నిర్వాసితుల పునరావాసం... డబుల్ ఇళ్ల సమస్యలపై
- మహిళల రక్షణకు సంఘీబావ కార్యక్రమాలు
- సిద్దిపేట జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సమరశీల ఉద్యమాలు
- 1, 2 తేదీల్లో గజ్వేల్‌లో భారీ ర్యాలీ, ప్రతినిధుల సభలు
- హాజరుకానున్న సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,
- కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

సిద్దిపేట గడ్డపై ఎర్రజెండా రెపరెపలాడుతోంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐఎం సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా మహాసభల్ని జరుపుకుంటోంది. అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి సమస్యల్ని పరిష్కరించడంలో సీపీఐఎం ముందుంది. ఈ నెల 1, 2 తేదీల్లో గజ్వేల్ పట్టణంలో జిల్లా 3వ మహాసభలు నిర్వహించనున్నారు. ఇప్పటికే శాఖా మండల మహాసభలు పూర్తి చేశారు. జిల్లా మహాసభల జయప్రదం కోసం గజ్వేల్‌లో ఆహ్వాన సంఘం భారీ ఏర్పాట్లు చేసింది. ఆదివారం పట్టణంలో భారీ ర్యాలీతో మహాసభలు ప్రారంభం కానున్నాయి. బహిరంగ సభ, ప్రతినిధుల మహాసభలకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా పోరాటాలు...విజయాలు

సిద్దిపేట జిల్లాలో సీపీఐఎం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించింది. జిల్లాలోని సాగు, తాగునీటి ప్రాజెక్టులతో పాటు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు నడిపిన ఫలితంగానే పాలకులు అనేక పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో మల్లన్నసాగర్ లాంటి ముంపు బాధితుల పక్షాన సాగించిన పోరాటం విరోచితమైనదిగా పేరొందింది. జైలు జీవితాన్ని సైతం లెక్క చేయకుండా సీపీఐఎం నాయకత్వం నిర్వాసితులకు న్యాయం చేకూరే వరకు పోరాడారు. అదే స్ఫూర్తితో జిల్లాలోని సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై పోరాటాలు సాగించింది. గ్రామీణ ప్రాంతాల్లోని హమాలీ కార్మికుల్ని సంఘటితం చేసి కూలిరేట్ల పెంపు, భద్రత, గుర్తింపు వంటి సమస్యలపై పోరాడింది. జిల్లాలో వ్యవసాయం తర్వాత జీవనాధారంగా ఉన్న బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంఖ్య గణనీయంగా ఉంది. బీడీ కార్మికులకు కూలిరేట్లు పెంచాలని, పీఎఫ్, ఇఎస్ఐ సదుపాయం, కంపెనీలు చేసే దోపిడి వంటి సమస్యలపై సీపీఐఎం కార్మికుల తరపున పోరాడింది. అదే విధంగా రవాణా రంగంలోని కార్మికులెదర్కొనే అనేక సమస్యల్ని గుర్తించి వారందర్నీ సంఘం ఏర్పర్చి కొట్లాడింది ఎర్రజెండా. భవన నిర్మాణం, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశాలు, అంగన్వాడీలకు కనీస వేతనాల పెంచాలనే పోరాటాలు, వారి ఇతర సమస్య పరిష్కారం కోసం సాగించిన ఉద్యమాలకు ఎర్రజెండా నాయకత్వం వహించింది. గజ్వేల్ ప్రాంతంలో విస్తరిస్తున్న పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల జీతభత్యాలు, పర్మినెంట్ వంటి సమస్యలపై కూడా అనేక పోరాటాలు చేశారు. తక్షశిల వంటి పరిశ్రమల్లో ఎర్రజెండ నీడన కార్మికులు యూనియన్‌గా ఏర్పడి అనేక విజయాలు సాధిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఏడాదికి 200 పని దినాలు, రూ.600 వేతనం చెలించాలని కొట్లాడారు. జిల్లాలో రైతులెదుర్కొంటున్న ధాన్యం, పత్తి, ఇతర పంటల కొనుగోళ సమస్యతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐఎం నాయకులు కొనుగోలు కేంద్రాల్ని సందర్శించారు. విత్తనాలు, ఎరువులు ధరల భారం, కొరత వంటి సమస్యలపై కూడా సీపీఐఎం రైతుల పక్షాన పోరాటాలు చేసింది. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐఎం కొట్లాడింది. ఏజెసీలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. మల్లన్న సాగర్ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు పంచాలని, ట్రిబుల్‌ఆర్, గౌరవెల్లి నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని ఆందోళనలు, పోరాటాలు నడిపింది. అదే విధంగా విద్య, వైద్య రంగాల్లోని సమస్యలపై కూడా కదిలింది. నిరుద్యోగులకు అండగా నిలబడింది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు, దాడులకు వ్యతిరేకంగా సంఘీబావ కార్యక్రమాలు చేపట్టింది. దళితులు, గిరిజనుల సంక్షేమం, వివక్ష వంటి అంశాలతో పాటు సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు చేపట్టింది.

నేడు భారీ ర్యాలీ, సభ

సీపీఐఎం సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు గజ్వేల్ పట్టణంలోని (సీతారం ఏచూరి నగర్) కొలాటీరాం పంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. మహాసభల్ని పురస్కరించుకుని ఆదివారం గజ్వేల్ పట్టణంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరగనుంది. స్థానిక ఆంధ్రాబ్యాంకు నుంచి కొలాటీరాం పంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. జిల్లా వాప్తంగా సీపీఐఎం శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రానున్నారు. ఎర్రజెండాలు చేతబూని రెడ్‌షర్ట్ వాలంటీర్లు కవాతు తొక్కనున్నారు. అనంతరం పంక్షన్ హాల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అదే విధంగా జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, బాస్కర్, సందబోయిన ఎల్లయ్య, ఇతర నాయకులు ప్రసంగించనున్నారు.

మహాసభలకు భారీ ఏర్పాట్లు

రెండు రోజుల పాటు జరగనున్న సీపీఐఎం జిల్లా మహాసభలకు గజ్వేల్ పట్టణంలో భారీ ఏర్పాట్లు చేశారు. పట్టణ వీధులన్నీ ఎర్రజెండాల రెపరెపలతో ఎరుపుమయంగా మారాయి. పట్టణ కూడళ్లల్లో ఎర్రజెండాలు, తోరణాలు కట్టారు. మహాసభలు జరగనున్న పంక్షన్‌హాల్‌లో అమరవీరుల స్మారక స్థూపం, చిత్రపటాలతోపాటు ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించారు. మహాసభల్లో పాల్గొననున్న ప్రతినిధులు, నాయకులకు భోజనాలు, వసతి ఏర్పాటు చేశారు. ప్రజానాట్య మండలి కళాకారులు ఆటా-పాటా-మాటలతో కళా ప్రదర్శనలిస్తారు.

భవిష్యత్ పోరాట కర్తవ్యాల రూపకల్పన:

ఆముదాల మల్లారెడ్డి, సీపీఐఎం జిల్లా కార్యదర్శి



జిల్లా మహాసభల్లో గ మూడేళ్ల కాలంలో నిర్వహించిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకుని రాబోయే మూడేళ్ల కాలంలో చేపట్టాల్సిన భవిష్యత్ పోరాట కర్తవ్యాల్ని రూపొందించుకుంటాం. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా శాఖ నుంచి జిల్లా మహాసభల నిర్వహిస్తున్నాం. సిద్దిపేట జిల్లాలో రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, విద్యార్థి, యువజనులు ఎదర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నీడన అనేక సమరశీల పోరాటాలు నిర్వహించాం. సీపీఐఎం పోరాటాల ఫలితంగా అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయి. రాబోయే కాలంలోనూ మరిన్ని పోరాటాలు చేపటేందుకు అవసరమైన కర్తవ్యాల్ని మహాసభ నిర్ణయిస్తుంది. కార్మికులకు రూ.26 వేల కనీస వేతనాలు, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర, గ్రామీణ పేదల సంక్షేమం, మైనార్టీలు, మహిళలకు రక్షణ, దళితులు, గిరిజనులకు సామాజిక న్యాయం, విద్య, వైద్యం ప్రయివేటీకరణ, మతోన్మాదం, బీడీ కార్మికుల సంక్షేమం, సిద్దిపేట జి ల్లా సమగ్రాభివృద్ధి వంటి అంశాలపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు ఆమోదిస్తాం. పార్టీ, ప్రజా సంఘాలు మరింత బలోపేతం అవ్వడం కోసం ఊరూరా సీపీఐఎం విస్తరించేందుకు దోహదపడే కర్తవ్యాలతో ముందుకు సాగనున్నాం.

రాష్ట్రానికి మణిహారం సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్

ఆరు రోజుల్లో 18 ఆపరేషన్లు

ప్రభుత్వాలు చేయని పని సత్యసాయి సంస్థ చూపించింది

పునర్జన్మనిచ్చిన డాక్టర్లు దేవుళ్ళు

విలువలను, మానవత్వాన్ని పెంపొందించాలి

మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-కొండపాక



ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వాలు చేయని పనిని సత్యసాయి సేవా సంస్థలు చేస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు సిద్దిపేట జిల్లా కొండపాక ఆనంద నిలయం శివారులో ఏర్పాటు అయిన సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్ ఆస్పత్రిలో ఆరు రోజుల్లో 18 ఆపరేషన్లు విజయవంతంగా చేసిన సందర్భంగా ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్యసాయి సేవా సంస్థ మధుసూదన సాయి 2022లో సత్యసాయి విద్యా నికేతన్ వార్షికోత్సవ సమయంలో మాట్లాడిన సందర్భంగా ఆసుపత్రి నిర్మాణానికి బీజం పడిందన్నారు 2023లో ఆసుపత్రిని ప్రారంభించి 2024లో ఆరు రోజుల్లో 18 ఆపరేషన్ చేయడం గొప్ప విషయమన్నారు. పసి హృదయాలకు పునర్జన్మనిచ్చిన డాక్టర్లు దేవుడితో సమానమన్నారు. ఎన్ని కోట్లు ఉన్నా, అధికారం, ఆర్భాటాలు ఉన్నా ఇలాంటి కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందన్నారు. మంత్రి పదవి కన్నా ఇలాంటివి చేయడం తన జన్మ ధన్యం అయిందని పేర్కొన్నారు. చిన్న వయసులోనే తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ఉచిత చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్న ఆస్పత్రి సేవలను ప్రశంసించారు.

"సత్యసాయి ఆస్పత్రి సేవలను దేశంలోని 10వేల గ్రామాల్లోని చిన్నారులకే కాకుండా, 18 ఇతర దేశాల్లోని పిల్లలకు కూడా అందుబాటులో ఉన్నాయని, గత 12 ఏళ్లలో 33,600 మందికి పైగా చిన్నారులకు సర్జరీలు నిర్వహించారు. పేద కుటుంబాల ఆవేదనలకు ఈ ఆస్పత్రి ముగింపు పలుకుతున్నది. అత్యాధునిక పరికరాలు, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నది"అని హరీష్ అన్నారు.చిన్న వయసులోనే తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొని జీవన పోరాటంలో గెలిచిన చిన్నారులను చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు మన తెలంగాణలోనూ ఇలాంటి ఆస్పత్రి ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ఈ సందర్భంగా సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్, మధుసూదన సాయిలను హరీష్ రావు హృదయపూర్వకంగా అభినందించారు. వారిద్దరి నాయకత్వం వల్లే ఇలాంటి గొప్ప సేవా సంస్థలు సమాజానికి లభిస్తున్నాయన్నారు.

ఇది కేవలం వైద్యసేవ మాత్రమే మాత్రమే కాదని మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇలాంటి గొప్ప సేవలను అందించినందుకు సత్య సాయి ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి చైర్మన్ శ్రీనివాస్, ఆనంద నిలయం ట్రస్ట్ చైర్మన్ కెవి రమణ చారిలు మాట్లాడారు. ఆనంద నిలయం ఆవరణలోని అష్టాదశ శక్తిపీఠ దేవాలయంలో హరీష్ రావు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆనంద నిలయం వృద్ధాశ్రమాన్ని బాల సదనాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. డాక్టర్లకు విజ్ఞాపికలను అంద చేశారు.

తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్సే..

- అనుభవించింది వేరేటోళ్లు
- బీఆర్ఎస్‌పై ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ విమర్శలు

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో బిల్లు పాస్ చేయించి రాష్ట్రాన్ని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. కానీ గత పదేండ్లు అనుభవించింది మాత్రం వేరోళ్లని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ అన్నారు. మండల పరిధిలోని ప్యారవరం గ్రామంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్యారవరం గ్రామానికి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టేందుకు సీఆర్ఆర్ నిధులు రూ.3 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రానున్న వర్షాకాలం వరకు ఈ పనులను పూర్తిచేయాలని అధికారులను సూచించారు. గత ప్రభుత్వం రూ.48 వేలకోట్ల పెండింగ్ బిల్లులను పెట్టిందని అయినా తాము వెనకాడకుండా బిల్లులను క్లియర్ చేస్తూ కొత్త పనులను చేపట్టేందుకు ధైర్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇప్పటికే రైతు రుణమాఫీ 75శాతం పూర్తి చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కోసం 330 కోట్లు ఆర్టీసీకి చెల్లించామన్నారు. రైతు రుణమాఫీ రైతుబంధు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళతామన్నారు. అందరికీ సమాన హక్కులు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దే శమన్నారు. అందుకే కులగణన కార్యక్రమం చేపట్టినట్టు తెలి పారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణలోనే జహీరా బాద్ ఇంకో ఐదేండ్లలోనే నెంబర్ వన్‌గా ఉంటుందన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు కొనసాగుతుంద న్నారు. పరిశ్రమల్లో లోకల్ కోట 50శాతం పెట్టి ఇక్కడ యువతకు నైపుణ్యాన్ని పెంచి ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు.

జహీరాబాద్ అభివృద్ధికి కృషి..

జహీరాబాద్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నా నన్నారు. అందులో భాగంగానే బొడ్మట్‌పల్లి నుంచి మెటల్ కుంట రోడ్డు, బీదర్ టు తాండూరు రోడ్డుకు నేషనల్ హైవే చేయాలని, అంతేకాకుండా సంగారెడ్డి టు చేరాగ్ పల్లి వరకు ప్రస్తుతం ఉన్న ఫోర్ లైన్ రోడ్డును సిక్స్ లైన్స్‌గా మార్చి ఎక్స్ప్రెస్ వేగా మార్చాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరినట్టు చెప్పారు. అనంతరం



మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ.. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల గ్రామ ప్రజల అవస్థలు తీరుతాయన్నారు. నియోజ కవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని అందుకు నిధులు కేటాయించాలని ఎంపీ సురేష్ కుమార్ షట్కర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, తన్వీర్, పార్టీ మండ లాధ్యక్షులు హనుమంతరావు పాటిల్, మాజీ ఎంపీపీ దేవదాస్, నాయకులు శంకర్ పాటిల్, రాజు, నరేష్, పంచాయతీరాజ్ జిల్లా అధికారి జగదీశ్వర్, తహసిల్దార్ తిరుమ లరావు, ఎంపీడీవో సుధాకర్, పీఆర్ డిప్యూటీ ఇంజనీర్ మల్లయ్య, ప్రత్యేక అధికారి యాసిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

18 గొర్రెలు మృతి

నవతెలంగాణ-దౌల్తాబాద్



అజాగ్రత్తగా అతివేగంగా గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్ గొర్రెలను ఢీకొట్టగా 18 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడిన సంఘటన శనివారం సాయంత్రం దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గొల్ల పుష్ప- శ్రీనివాస్ దంపతులు గొర్రె కాపరులుగా గొర్లు మేకలను పోషించుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ప్రతిరోజు మాదిరిగానే శనివారం ఉదయం గొర్రెలను మేత కోసం అడవి ప్రాంతానికి తీసుకెళ్లారు. సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువచ్చే క్రమంలో పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అజాగ్రత్తగా అతివేగంగా వచ్చిన ఒక ట్రాక్టర్ గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో గొర్రెల మందలో ఉన్న 18 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఇది చూసి పొట్టకూటి కోసం జీవనాధారంగా గొర్ల కాపరులుగా వాటిని పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అలాంటి గొర్ల మందపై ట్రాక్టర్ దూసుకొచ్చి ఇన్ని గొర్రెలు చనిపోవడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల రూపాయల మేర నష్టం జరిగినట్టు బాధితుడు శ్రీనివాస్ బోరున విలపించారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న దౌల్తాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు...


గీతంలో ఉత్సాహభరితంగా కేక్ మిక్సింగ్ వేడుక

నవతెలంగాణ-పటాన్‌చెరు




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని హాస్పిటాలిటీ(ఆతిథ్య) విభాగం ఆధ్వర్యంలో శనివారం కేక్ మిక్సింగ్ వేడుకను ఉల్లాసంగా, ఉత్సాహ భరితంగా నిర్వహించారు. హాస్పిటాలిటీ డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు, పలువురు సిబ్బంది, పాకశాస్త్ర నిపుణులు శాంతాక్రజ్ వేషధారణలో పాల్గొని ముందస్తు క్రిస్మస్ వేడుక వాతావర ణాన్ని సృష్టించారు. కేక్ మిక్సింగ్ వేడుక అనేది క్రిస్మస్ సీజన్ ఆగమనాన్ని సూచిం చడమే గాక, కొత్త సంవత్సరాన్ని స్వాగతించే సమయం. ఇదో గౌరవనీయమైన సంప్రదాయం. ఇది ఆనందాన్ని ప్రతిబింబించడమే గాక, విద్యార్థుల మధ్య ఐక్యత, బృంద స్ఫూర్తిలను చాటిచెబుతుంది. అలాగే సమృద్ధిగా పంటలనిచ్చిన ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేస్తుంది. ఎండు పళ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాలు, రసాల శ్రేణిని కలపడం, వాటిని రెండు మూడు వారాల పాటు ఊర బెట్టి గొప్ప మిశ్రమాన్ని సృష్టించడం వంటి సంతోషకరమైన ఆచారంలో విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమం పాకశాస్త్ర కళలను ప్రోత్సహించడమే కాకుండా ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ తో సహా విభిన్న రంగాలకు చెందిన విద్యార్థుల మధ్య స్నేహాన్ని పెంపొందిస్తుంది' అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. ఈ కేక్ మిక్సింగ్ వేడుకలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలువురు చెఫ్‌లు, ఆతిథ్య విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అటు గీతం ఉన్నతాధికారులు, ఇటు శాంతాక్రజ్ వేషధారణలోని విద్యార్థులు, సిబ్బంది.. సమ్మిళితంగా పండుగ వాతావరణాన్ని సృష్టించారు.కేక్ మిక్సింగ్ కేవలం పాక శాస్త్ర కళే కాదు, ఇది ఆశ, ఆనందం యొక్క వేడుక. ఈ సంప్రదాయంలో పాల్గొన డం వల్ల రాబోయే సంవత్సరంలో అదృష్టం, సంతోషం కలుగుతుందని పలువురు విశ్వసిస్తారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువతి మృతి



నారాయణ ఖేడ్ రూరల్ : నారాయణఖేడ్ వాసర్ గ్రామంలో ఈ నెల 22న జరిగిన ఒక హృదయ విదారక సంఘటనలో 18 ఏళ్ల యువతి స్నేహ రసాయన దాడికి గురై, శరీరంలో 60% కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఈ దారుణ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బీదర్ స్నేహపై రసాయనం తో దాడి చేసిన వ్యక్తి గుర్తించబడకపోవడంతో, పోలీసులు ఉన్నతాధికారులు తీవ్రంగా విచారణ చేస్తున్నారు. స్నేహపై జరిగిన రసాయన దాడితో ఆమె శరీరం కాలిపోయింది. అయితే ఆమెకు వెంటనే హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి క్షీణించింది. వారం రోజులపాటు ఆమె మృత్యువుతో పోరాడి శుక్రవారం రాత్రి మృతి చెందారు. స్నేహ మరణం కుటుంబ సభ్యులను, గ్రామస్తులలు తీవ్రంగా మనో వేదనకు గురిచేసింది. స్నేహ తండ్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బిరదర్ హనుమంతరావు, తల్లి మీనాలు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారికి కఠిన శిక్ష పడాని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు త్వరితగతిన విచారణ జరిపి నిందితుడిని పట్టుకుని, బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని కోరారు.

ఆంధ్రా నుంచి 6 కార్లు స్వాధీనం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి : మూడేళ్ల నుంచి పులివెందుల వైసీపీ నాయకుల చెరలో ఉన్న ఆరు కార్లను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం ఆదేశాలతో రంగంలోకి దిగిన వైఎస్సార్ జిల్లా పోలీసులు వైసీపీ నాయకుల దగ్గర ఉన్న ఆరు కార్లను బాధితుడు సతీష్ కుమార్ గుర్తించడంతో ఆయన సమక్షంలో తెలంగాణ పోలీసులకు అప్పగించారు. సంగారెడ్డికి చెందిన హరిహర ట్రావెల్స్ యజమాని సతీష్ కుమార్ కార్లను అద్దెకు ఇస్తుంటారు. 2021లో సతీష్ కుమార్ వద్ద ఆరు కార్లను వికారాబాద్‌కు చెందిన మణిరాజ్ అద్దెకు తీసుకుని పులివెందుల వైసీపీ నాయకుల వద్ద తాకట్టు పెట్టాడు. మూడేళ్ల కిందట సంగారెడ్డి పోలీస్ స్టేషన్ లో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనా కార్లను స్వాధీనం చేసుకోలేక పోయారు. మూడేళ్లలో బాధితుడు సతీష్ కుమార్ 15 సార్లు పులివెందుల, వేంపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ 2023 జనవరిలో సతీష్ తన కార్లు తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదు చేశాడన్నారు. ఈ ఫిర్యాదుపై జీడిమెట్ల పోలీసుల స్టేషన్‌లో పోలీసులు మణిరాజ్‌ను అరెస్టు చేయడం జరిగిందని, కానీ స్టేషన్ బెయిల్ ఇచ్చి విడుదల చేశారని తెలిపారు. ఏపీలో కార్లు ఉన్నాయని గుర్తించిన సతీష్ పోలీసులను ఆశ్రయించగా ఏపీ పోలీసులతో మాట్లాడి కార్లను సంగారెడ్డికి తీసుకువచ్చామని సీఐ తెలిపారు.

టోప్యా నాయక్ తండాలో తాగునీటి ఎద్దడి



నవతెలంగాణ- ఝరాసంగం

మండలంలోని బోజ్యానాయక్ గ్రామపంచాయతీ పరిధిలోని టోప్యా నాయక్ తాండాలో తాగునీటి ఎద్దడి ఏర్పడి.. గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తాండాలో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ ఉన్నప్పటికీ ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. గత నెల రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ఆ ట్యాంకులోకి చుక్క నీళ్ళు రావడం లేదు. అలాగే ఈ తండా పెద్ద కొండపై ఉండటంతో బోర్లకు చేతిపంపులు బిగించిన వాటిని లాగడానికి ఏమాత్రం అనువుగా ఉండదు. దాంతో ఈ తండాలో ఉన్న బోరుకు సింగిల్ ఫేస్ మోటార్ బిగించి నీటి సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఇది కూడా పనిచేయక పోవడంతో గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తాగు నీటి సమస్య దృష్ట్యా గత కొన్ని నెల క్రితం ఈ తాండాలో కొత్తగా బోరు వేసినప్పటికీ త్రీ పేజ్ విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటారు బిగించలేదు.తాగునీటి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరాను చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకుని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్క రించాలని టోప్యానాయక్‌తాండా గిరిజనులు వేడుకుంటున్నారు.

సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం

నవతెలంగాణ-చౌటకూర్



మండలంలోని సుల్తాన్ జేఎన్టీయూ కళాశాలలో ప్రతిష్టాత్మక సైన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు సైన్సు అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీజీకోస్ట్) ఆ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సైన్స్ సెంటర్‌ల ఏర్పాటుకు ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్సు అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌ను ఇస్తూ జీఓ నెంబర్ 151ను రూ.6 కోట్ల 65 లక్షలతో ఒక్కో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు నిధులు విడుదల చేసింది. సైన్స్ సెంటర్లు ముఖ్యంగా విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఎలక్ట్రానిక్స్, లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, అండ్ ఐటీ రంగాల్లో ఉన్న విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పరుచుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ సైన్సు సెంటర్ల ద్వారా సైన్స్ ఎగ్జిబిషన్లు, సైన్స్ కాంపిటీషన్లు, హెల్తి డిబేట్స్, క్విజ్‌పోటీలు, సెమినార్లు, ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వ హించుకోవడానికి చక్కటి వేదికలు అవుతాయని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ క్యాంపస్‌లో ఈ సైన్స్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

జిల్లాలో కెనరా బ్యాంక్ 18వ శాఖ ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి బైపాస్ వద్ద కెనరా బ్యాంకు 18వ శాఖను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకులు రైతులకు, ఎంఎస్ఎంఈ, ఉపాధి, అన్ని ప్రాధాన్యత రంగాలకు ఎటువంటి అడ్డంకులు కల్పించకుండా ఖాతాదారులకు విరివిగా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కోరారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు వారు.. సీఎస్ఆర్ ఫండ్ ద్వారా పోతిరెడ్డిపల్లి జెడ్పీహెచ్ స్కూల్ వారికీ రూ.44,700 వెచ్చించి సౌండ్ సిస్టంను అందించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి శ్రీనివాస్, జిల్లాలీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రాణాలకు హాని కలిగించే డ్రగ్స్‌కిదూరంగా ఉండాలని విద్యార్థులకు పోలీసులు సూచించారు. రామచంద్రాపురం పట్టణంలోని గీతా భూపాల్ రెడ్డి జూనియర్ కళాశాలలో శనివారం యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ టీం సభ్యులు డీఎస్పీలు సుబ్బరాయుడు రెడ్డి, హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వాడడం వల్ల జరుగుతున్న నష్టాలు, డ్రగ్స్ వల్ల యువత చెడుదారి పడుతున్న దాని గురించి వివరించారు. డ్రగ్స్ వాడాలని ఎవరైన ప్రేరేపిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, గోపి, ఎస్ఐ శశాంత్ రెడ్డి మరియు గీతా గోపాల్ రెడ్డి ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు.

విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా?

గురుకుల, సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు మృతి చెందుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని.. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. కాగా ఇంతమంది విద్యార్థులు మృతి చెందుతున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ల ఆత్మహత్యల కలకలాలు సంచలనం రేపుతున్న ఏ మాత్రం కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. అలాతే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దాని ద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి ప్రత్యేక కారణమ వుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరి ంచడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు, రాజకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, రవి, సాయి, నవీన్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : బంద్‌లో భాగంగా జోగిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజుల నుంచి రోజుకో పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారన్నారు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మృతి చెందారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేద న్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజకుమార్,ఎస్ఎఫ్ఐ నాయకులు ,కృష్ణ, రవి, సాయి, నవీన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భ ంగా డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. ఫుడ్ పాయిజన్‌తో మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, రంజిత్, మహేష్, యాషర్, హైమద్, మహమ్మద్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ రూరల్ : బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ అశోక్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అధికా రులు నామమాత్రంగా సందర్శిస్తున్నారని మండిపడ్డారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక కమిటీని వేసి హాస్టల్ టూ హాస్టల్ తనిఖీలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం సంబంధించిన నిధులు సక్రమంగా ఇవ్వాలన్నారు. గతంలో సంగారెడ్డి జిల్లాలో బీసీ గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థి మృతి చెందిందని నారాయణఖేడ్ నియోజకవర్గం బీబీపేట్ గ్రామంలో హైస్కూల్లో ఫుడ్ పాయిజన్ జరగడం 25 మంది అస్వస్థకు గురయ్యారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు కోసం అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్,రాజు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

నాగలిగిద్ద మండలంలో ప్రభుత్వ పాఠశాల, మొరిగి గ్రామంలో మోడల్ స్కూల్ ప్రైమరీ స్కూల్‌లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాగలిగిద్ద మండల నాయకులు శ్రీను, సంతోష్‌లు మాట్లా డుతూ...సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో, జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా.. ప్రభుత్వాలు అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్ శ్రీకాంత్ చింటూ తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం

కంగ్టి : వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పాఠశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివరాజ్, విష్ణు మాట్లాడుతూ.. గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు మృతి చెందుతున్నా. ప్రభుత్వం నిమ్మకునీరేతినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఫుడ్‌పాయిజన్ ఎందుకు జరుగుతుందో ప్రత్యేక కమిటీ వేసి ఆరా తీయాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాల బాట పడుతామని హెచ్చరించారు.

పటాన్‌చెరు : పటాన్ చెరు పారిశ్రామిక వాడలో ఎస్ఎఫ్ఐ చేపట్టిన బంద్ విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రవి అన్నారు. పాఠశాల, హాస్టళ్లు, గురుకుల పాఠశాల విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో హాస్పిటల్ పాలవుతున్నారని.. ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మృతి చెందారన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.















కుటుంబ సర్వేకోసం 08455-276155ను సంప్రదించండి

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే శనివారంతో ముగిసిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సర్వేలో ఇంకా మిగిలి వున్న కుటుంబాలు టోల్ ఫ్రీ నెంబర్ 08455-276155 కి ఫోన్ చేస్తే, సర్వే సిబ్బంది వచ్చి వారి వివరాలు సేకరిస్తారని ఈ అవకాశాన్ని జిల్లా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. నిబంధనలు విస్మరిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జూకల్ కేజీబీవీ హాస్టల్‌లో ఆర్డీఓ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక చక్రవర్తి నారాయణఖేడ్ మండలం జూక్కల్ తాండా వద్ద ఉన్న కేజీబీవీ హాస్టల్లో శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసి, వంట గదులు పరిశీలించారు. నాణ్యమైన సరుకులు, కూరగాయలు ఉండాలని, పరిశుభ్రంగా ఉండే విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూపరింటెండెంట్‌కు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, సిసి వాజిద్ ఉన్నారు.

పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతిని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ, తొలి అమరుడు పోలీసు కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా నేటి ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద, గ్రామాల్లో, మండలాల్లో అమర వీరుల స్థూపాల వద్ద నిర్వహించనున్న కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని రాష్ట్ర ముదిరాజ్ మహిళా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మందుల వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగారెడ్డి ముదిరాజ్ భవన్‌లో శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోహరిప్రసాద్ ముదిరాజ్, అరుణ్, సందీప్, ధిపక్, భానుప్రసాద్, సుధాకర్, గణేష్, లావణ్యసుప్రియ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నేడు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-వట్‌పల్లి, జిన్నారం, మునిపల్లి

ప్రజాపాలన దినోత్సవాల్లో భాగంగా నేడు పాఠశాలల్లో విద్యార్థులకు ఇంధన వనరుల అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు వట్‌పల్లి ఎంఈఓ గోవింద్‌రెడ్డి, జిన్నారం ఎంఈఓ, చెట్లపోతారం ప్రధానోపాధ్యాయులు కుమార స్వామి, మునిపల్లి ఎంఈఓ భీమ్‌సింగ్‌లు తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. వట్‌పల్లి మండలంలోని దేవునూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థులు, మునిపల్లి మోడల్ స్కూల్‌లో 50 నుంచి100 మంది విద్యార్థులు పాల్గొంటారని ఆయా మండలాధికారులు తెలిపారు. డిసెంబర్ 3న కూడా పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు.



అన్ని మతాల సారం ఒక్కటే

నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని మతాల సారం ఒక్కటే అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం అన్నారు. జహీరాబాద్ హెూతి.కె గ్రామంలో శనివారం జరిగిన నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిషప్, పాస్టర్‌లు స్వరాజ్, సునీల్, జైపాల్, సామెల్, దేవదాస్, రుక్మయ్య, బాల్‌రాజ్, దిలీప్, సుధాకర్, సుభాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాభివృద్ధికి రూ.2లక్షల విరాళం



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయాభివృద్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల లలిత నరసింహారెడ్డి రూ.2లక్షల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పడమటి లక్ష్మారెడ్డికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి చందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిమ్ముల దేవేందర్ రెడ్డి, కోశాధికారి భాస్కర్ రెడ్డి, మంద బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాల్కల్ ఏపీఎంగా ధనరాజ్ గిరి



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ మండల నూతన ఏపీఎంగా ధనరాజ గిరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఏపీఎం కుమార్ జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కంగ్టి మండలం నుంచి ధనరాజ్ గిరి ఇక్కడికి వచ్చారు. కాగాశనివారం మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బదిలీ అయిన ఏపిఎం కుమార్‌ను మహిళా సమైక్య సీసీలు, వివోఏ సిబ్బంది శాలువాతో సన్మానించారు. గత 9 ఏండ్లుగా కుమార్ అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. అనంతరం నూతన ఏపిఎంను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సిద్ధన్న, రాజు, మిట్టప్ప, పుండలిక్, వెంకట్ రెడ్డి, గ్రూప్ లీడర్లు సిబ్బంది ఉన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రంగరాముల స్వామి ఆలయం వద్ద శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు భారీ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బు రెడ్డి గారి భోజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటేశం గౌడ్, గోకర్ జనార్ధన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7 నుంచి సీఎం కప్

- మూడు దశల్లో క్రీడా పోటీలు..
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 7వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'సీఎం కప్ క్రీడా పోటీలు' నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. కలెక్టరేట్‌లో సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేకాధికారులు, వివిధ స్పోర్ట్స్ కమిటీలతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిసెంబర్ 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో సీఎం కప్ పోటీలు, డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16వ తేదీ నుండి 21 వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తారన్నారు. షెడ్యూల్ ప్రకారం నిష్పక్షిక వాతావరణంలో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయి, మండల, మున్సిపల్ , జిల్లా లో జరిగే పోటీలకు విస్తృత ప్రచారం చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మండలంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు సభ్యులను క్రీడా పోటీల్లో భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మహిళా ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజా ప్రతినిధులను, క్రీడా పోటీలకు ఆహ్వానించాలని సూచించారు. క్రీడా పోటీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మండల గ్రామస్థాయిలో కల్పించాలని క్రీడా ప్రాంగణంలో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చేలా క్రీడా పోటీలు నిర్వహించాలని అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌ఓ పద్మజ రాణి, జిల్లా యువజన, క్రీడా శాఖాధి కారిఖాసీం బేగ్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో పలు తీర్మాణాల ఆమోదం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పాలకవర్గ సర్వసభ్య సమావేశాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయ సమావేశంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో రూ.75 లక్షల వ్యయంతో తాగునీరు, పారిశుధ్యం, వాహనల మెయింటినెన్స్, మరమ్మతుల కోసం కౌన్సిల్ ఆమోదం నిమిత్తం ప్రతిపాదించిన ఐదు ఎజెండా అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు రివ్యూ చేస్తూ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. మున్సిపాల్టీ పరిధిలో 75 హైమాస్ట్ లైట్స్‌కు గాను 50 లైట్లు పనిచేయడం లేదని వారం లోపల అన్ని లైట్లు వెలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సదరు అధికారులను ఆదేశించారు. దాదాపు 2500 తాగునీరు సరఫరా కనెక్షన్‌లు మంజూరు చేయకుండా పెండింగ్లో పెట్టినట్లు తెలిసిందని.. రేపటి లోగా వాటిని అన్నిటిని మంజూరు చేసి కనెక్షన్లు ఇవ్వాలన్నారు. మున్సిపాల్టీ పరిధిలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం మంజూరీకి, ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరికి, సర్వే నెంబర్ 81లో 1 ఎకరం స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి, ఫైర్ స్టేషన్ మంజూరికి, జనాభా ప్రాతిపదికన అవసరమైన అంగ న్వాడి కేంద్రంల మంజూరికి కౌన్సిల్ తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపాలని కోరుతూ.. వాటన్నింటినీ త్వరలో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే డంపింగ్ యార్డ్ సమస్యల పరిష్కరిస్తామన్నారు. సమాశానికి హాజరైన ఎంపీకి చైర్‌పర్సన్ కొలను రోజా రాణి, కమిషనర్ మంగతాయారు, కౌన్సిల్ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన సీఐ రవీందర్ రెడ్డికి స్వాగతం పలుకుతూ కౌన్సిల్ సన్మానించింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులతో పాటు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీని సన్మానించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి..



మున్సిపల్ సమావేశానికి హాజరైన ఎంపీ రఘునందన్‌రావును మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ మల్లికార్జున్, ఆర్వో నర్సింలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టొరెంటో గ్యాస్ పైప్‌లైన్ తవ్వకాలు నిలిపివేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్, కోహీర్

గ్రామానికి ఆనుకుని టొరెంటో గ్యాస్ ఏజెన్సీ వారు నిర్మిస్తున్న పైప్‌లైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. కోహీర్ మండల పరిధిలోని మద్రి గ్రామ శివారులో పొలాల నుంచి గ్రామానికి ఆనుకోని టొరంటో గ్యాస్ ఏజెన్సీ వారు రాత్రికి రాత్రే పైప్‌లైన్ కనెక్షన్ ఇస్తున్న విషయాన్ని గ్రహించి.. గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా.చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్యాస్ ఏజెన్సీ అక్రమ తవ్వకాలను నిలిపివేసి గ్యాస్ పైపులైన్ నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దాంతో స్పందించిన చంద్రశేఖర్.. గ్రామస్తులతో కలిసి టొరెంటో గ్యాస్ పనులు జరుగుతున్న స్థలాన్ని శనివారం పరిశీలించారు. గ్రామస్తులకు అండగా నిలుస్తున్నాని.. ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా ఉన్నత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోహీర్ అధ్యక్షుడు శంషీర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అర్షద్ అలీ, వైస్ ఎంపిపి షాకిర్ అలీ, ఎంపీటీసీఅబ్దుల్ హన్నన్ జావిద్, మల్లన్న పాటిల్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడునర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో వీధి దీపాల ఏర్పాటు

నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను ఇటీవల నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సందర్శించారు. పాఠశాలకు వెళ్లే దారిలో వీధి దీపాలు లేక విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాత్రి సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి విన్నవించారు. సమస్యను పరిశీలించిన ఆయన వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పాఠశాలకు వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ విద్యుత్ అధికారులు శనివారం స్తంభాలను, వీధి దీపాలను ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయుల తరుపున యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.



రక్తదానంతో ప్రాణాలు కాపాడడమే లక్ష్యం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రక్తదానం చేయడం వల్ల మానవుల ప్రాణాలు కాపాడడమే తమ లక్ష్యమని సామాజిక కార్యకర్త ఓం ప్రకాష్ అన్నారు. నారాయణఖేడ్ రామ్ మందిర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని.. దాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగేండ్ల నుంచి అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నామన్నారు. కొన్నేండ్లుగా వివిధ ప్రముఖుల జయంతుల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ మందిర్ అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు స్వాములు శివానంద్ గురుస్వామి, మోహన్ గౌడ్ గురు స్వామి, మల్లప్ప గురుస్వామి, పాండు గురు స్వామి, ఈ కార్యక్రమానికి సహకరిం చిన శ్రీమహాలక్ష్మి హాస్పిటల్, స్వర్ణ జ్యువెలర్స్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మున్సిపల్ పట్టణానికి చెందిన రజాక్ మనుమడు జావిద్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రోజున మృతుని కుటుంబ సభ్యులను పరావ ర్శించారు. ధైర్యంగా ఉండాలని భరసానిచ్చారు. అనంతరం నారాయణఖేడ్ మండల నర్సపూర్ గ్రామ నాయకులు జైపాల్ కుమారుడి మొదటి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బరులు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. జైపాల్ కుమారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బి రాజు, మజారోద్దీన్, గౌస్ చిస్తీ, పవన్, షకీల్, సోను, ఖలీల్, ఫయాజ్, మజర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలి

పరిసరాలను పరిశీలించిన అధికారులు
విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కమిటీ సభ్యులు



నవతెలంగాణ-మనోహరాబాద్

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ఫుడ్ సేఫ్టీ కమిటీ మండల స్పెషల్ ఆఫీసర్ పీఆర్ ఈఈ నర్సింలు పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ కమిటీ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచన్ షెడ్డు, స్టోర్ రూం, టాయిలెట్లను వారు పరిశీలించారు. అనంతరం కమిటీ స్పెషల్ ఆఫీసర్ నర్సింలు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్‌కు సూచించారు. తమ పిల్లలకు ఎలాగైతే మంచి భోజనాన్ని అందిస్తామో అదేవిధంగా పాఠశాలల విద్యార్థులను కూడా చూడాలని ఆదేశించారు. ప్రతినిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి రోజు నాణ్యమైన కూరగాయలను తీసుకురావాలని నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా ఉండే విధంగా కాంట్రాక్టర్‌కు సూచించి సరఫరా చేసే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ పీఆర్ మధు, కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రస్తుత సీజన్‌లో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు హనుమంతపూర్‌లో పర్యటించి ఇక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీంతో ఎలాంటి అనారోగ్యం దరికి రాదని తెలిపారు. వెంటనే పారిశుద్ధ్య పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమంతాపూర్ గ్రామనాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నర్సాపూర్

కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు జిల్లా గ్రామీణ



అభివృద్ధి అధికారి సరస్వతి అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి మంతూర్ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు కొనుగోలు ప్రక్రియ ధాన్యం మిల్లులకు తరలింపు ట్యాబ్ ఎంట్రీ వివరాలను ఆమె సమీక్షించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలన్నారు. ధాన్యం వెళ్లిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని రైతులకు అన్ని అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నాన్ ఫామ్ మోహన్, ఏపీఎం గౌరీశంకర్, సీసీ, ప్రవీణ, సీఎలు మహేశ్వరి, జ్యోతి, కొనుగోలు కమిటీ సభ్యులు కవిత, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక దీపోత్సవం

పాల్గొన్న వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయితపరం జ్యోతి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయిత పరంజ్యోతి శనివారం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. అనంతసాగర్ రోడ్‌లోని అయిత చంద్రమౌళి వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉసిరి, తులసి, చెట్లకు పూలమాలతో అందంగా అలంకరించి దీపా జ్యోతులను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం చివరి శనివారం కావడంతో కార్తీకదీపం నిర్వహించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటలక్ష్మి, మాజీ వార్డ్ మెంబర్ సంతోష్, డైరెక్టర్ రఘురాములు, క్లబ్బు జోన్ చైర్మన్ వనిత, సుధాకర్, దివాకర్, రామలింగం, బంటి, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఎల్‌ఓసి అండ

రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

ఆరోగ్యపరంగా ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ప్రభుత్వం నుంచి ఇచ్చే ఎల్ వో సి ఎంతో అండగా ఉంటుందని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్లకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన వడ్ల దయానంద చారి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో అత్యవసరంగా ఆపరేషన్ ఖర్చుల కోసం రూ.2,50 లక్షల ఎల్ ఓ సి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసం రంజిత్ రెడ్డి, వడ్ల. వెంకట చారి, పిట్ల. వెంకటేష్, పిట్ల.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్షర ది ప్లానెట్ స్కూల్లో సైన్స్ ఫెర్

ముఖ్య అతిథిగా తూప్రాన్ ఎంఈఓ పర్వతీ సత్యనారాయణ



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ పట్టణంలోని అక్షర ది ప్లానెట్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్, సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి తూప్రాన్ ఎంఈఓ పర్వతీ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు వివిధ సామాజిక రంగాలలో తమ ప్రతిభను కనబరిచారన్నారు. ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. అక్షర ప్లానెట్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో భవిష్యత్తులో సామాజిక, ప్రకృతి, వ్యవసాయ,విద్య, వాతావరణం, రవాణా వంటి విషయాలపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రాజెక్టుల రూపంలో విద్యార్థులు చాలా చక్కగా వర్ణించారని ఎంఈఓ పార్వతి సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, అక్షర ప్లానెట్ స్కూల్ ప్రిన్సిపల్, ఏవో స్రవంతి, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో రైతు సదస్సు

నవతెలంగాణ-టేక్మాల్

ఆధునిక పద్ధతులను నూతన వ్యవసాయాన్ని జోడించి వ్యవసాయంలో నూతన విప్లవాన్ని ఎలా సృష్టించాలో తెలిజేసేందుకు రైతు వేదికలో శనివారంసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ధనిక, పేద రైతులతోపాటు రాజకీయ నాయకులు అధికారులు పాల్గొన్నారు. ఆయా దేశాలలో వ్యవసాయం నూతన టెక్నాలజీని ఉపయోగించి ఎలా అభివృద్ధి చెందుతున్నారనే విషయాలను ఆన్‌లైన్ క్లాసుల ద్వారా వీక్షించారు. రైతులు మనదేశంలో కూడా ఇలాంటి వ్యవసాయ ఉత్పత్తులను సృష్టించుకోవాలని చెప్పారు. ఇలాంటి అవగాహన సదస్సులు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ చెల్లించాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్



నవతెలంగాణ-టేక్మాల్

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించడంలో ప్రభుత్వం మొండివైఖరి చూపిస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు చాంద్ పాషాలు ఆరోపించారు. శనివారం టేక్మాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరు సలమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల జీపిఎఫ్ పార్ట్ ఫైనల్‌లు, లోన్లు, సరెండర్ లీవ్‌ల బిల్లులు, రిటైర్మెంట్ అయినా ఉపాధ్యాయుల కమ్యూటేషన్ బిల్లులు, లీవ్ ఎన్క్యాష్మెంట్ బిల్లులు, మెడికల్ బిల్లులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, నాలుగు పెండింగ్ డిఏలను ప్రకటించాలని, పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని,317 జిఓ నాన్ స్పౌస్ బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని, సిపిఎస్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పోరాట కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

- ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చాలి
- సమగ్ర శిక్ష ఉద్యోగుల ఒకరోజు దీక్ష













నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మనోహరాబాద్ మండలంలోని మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎంఈఓ మల్లేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఎన్నో ఏళ్లుగా ఈ వ్యవస్థకు సేవ చేస్తూ వెట్టిచాకిరి చేస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. దాంతో గత సంవత్సరం సమ్మె చేస్తున్న సందర్భంలో టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే మీ సమస్యను వందరోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. మాట ఇచ్చి సుమారుగా సంవత్సరం గడుస్తున్నా. ఎలాంటి సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. కాబట్టి తాము సమ్మె నోటీస్ కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ తక్షణమే విద్యా శాఖలో విలీనం చేసి పేస్కేల్ అమలు చేసి, రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డు ఇప్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి అర్ పి ఎల్ యు శిరీష, యాస్మిన్, పి టి ఐ బ్రహ్మచారి, డాటా ఆపరేటర్ శ్రీశైలం, కోఆర్డినేటర్ శ్రావణ్, ఐ ఈ ఆర్ పి రజని, శ్వేత, కేజీబీవీ ఎస్ఓ గౌతమి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పాపన్నపేట మండల వనరుల కేంద్రం వద్ద ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు దీక్ష శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం హన్మ కొండలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే సీఎం స్పందించి ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో డిసెంబర్ మొదటి వారంలో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీ బీవీ సిబ్బంది. సీఆర్పీలు. సత్యనారాయణ రెడ్డి, మహేశ్వరి, దేవయ్య సంతోష్ రెడ్డి, ఎర్రగొండ స్వప్న, పాషా పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణ పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వెంటనే పేస్కేల్ అమలు చేయాలని సమగగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. కౌడిపల్లి ఉమ్మడి మండలాలకు చెందిన ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు, పిటిఐలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్‌లు కలిసి ఎంఆర్సి కార్యాలయం ముందు శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర పిలుపు మేరకు మెదక్ జిల్లా ఎంఐఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేక్రీబీూళణజ, ఉద్యోగులకు జీవిత బీమా, ఆరోగ్య భీమా, పదవి విరమణ బెనిఫిట్స్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, సీఆర్పీలు, అంజయ్య మల్లేశం, రాజశేఖర్, పిటిఐలు కృష్ణగౌడ్, సత్యం, యాదగిరి, మహిపాల్, అజీమ్, సౌజన్య, సంగీత, మెసెంజర్ సంజీవులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మాగోడు పట్టించుకొని తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షకులు మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఎన్నో ఏళ్లుగా ఈ వ్యవస్థకు సేవ చేస్తూ వెట్టిచాకిరి చేస్తున్నామని, గత ప్రభుత్వం తమకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. టీపీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ తక్షణమే విద్యా శాఖలో విలీనం చేసి పేస్కేల్ అమలు చేయాలని, రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డు ఇప్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షుడు శివరాజ్ (సి ఆర్ పి లు) జనరల్ సెక్రెటరీ ఎస్.ఓ బాలమణి, ఉపాధ్యక్షుడు మల్లేశం (పి టి ఐ)) కోశాధికారి ఎంఐఎస్ శ్రీకాంత్, కేజీబీవీ సిఆర్టిలు, సిఆర్పి ధర్మ, పిటిఐలు నగేష్, నాగరాజ్, మెసెంజర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేగుంట మండల వనరుల కేంద్రం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు, టిఎస్ఎస్‌యుఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నిరసన దీక్ష చేపట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఎస్ఎస్ఏ చేగుంట, నార్సింగ్ సిఆర్‌పిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఈఆర్ పిపిటిఐలు ఈ నిరసన దీక్షలో పాల్గొన్నారు. సమగ్ర శిక్ష మండల అధ్యక్షులు పులి రమేష్ మాట్లాడుతూ సీఎం తమకు ఇచ్చిన హామీని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంతోష్ రెడ్డి ,శ్రీనివాస్, బాలాగౌడ్, సౌజన్య,సుజాత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వెల్దుర్తి

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఒకరోజు దీక్ష కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ యాదగిరికి అందజేశారు. సమగ్ర శిక్ష కుటుంబం ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కౌసర్ ఫాతిమా మాట్లాడారు. విద్యాశాఖలో సమగ్ర శిక్షణలో అంకితభావంతో పని చేస్తూ కనీస వేతనం స్కేలు ఉద్యోగ భద్రత లేకుండా నిజజీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నామన్నారు. విద్యారంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. పాఠశాల విద్య మెరుగుదల కోసం తమ నైపుణ్యాలను ఉపయోగించి భావితరాలకు ఉపయోగపడేంగా కృషి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నవీన్, మాసాయిపేట కేజీబీవీ తేజ, సి ఆర్ పి జిల్లా జనరల్ సెక్రెటరీ రాజు, అశ్విని, శ్యామల, నాగమయ్య శ్రీనివాస్, సంతోష్, పాల్గొన్నారు.

మాలల ఐక్యతను చాటేందుకే సింహ గర్జన సభ

- మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ



నవతెలంగాణ-కౌడిపల్లి

మాలల ఐక్యతను చాటేందుకే డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మాలల సింహ గర్జన సభ నిర్వహిస్తున్నామని మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ తెలిపారు. శనివారం వారు కౌడిపల్లిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారని తమకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందన్నారు. తమ జనాభా తక్కువగా ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 కి వ్యతిరేకంగా ఉందని చెప్పారు. తప్పుడు ప్రచారంతో రాబోయే రోజుల్లో రిజర్వేషన్లు రద్దు చేసే అవకాశం ఉందని దీంతో మాలలు దీనస్థితిలో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. మాలలు రాష్ట్రంలో రెండవ స్థానంలో జనాభా కలిగి ఉందని, రిజర్వేషన్ కోటాలో కూడా మాలలకు స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మాలల ఆత్మగౌరవం కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మాలలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదులో ఆదివారం జరిగే మాలల ఆత్మగౌరవ సభకు మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు భూషణం, సంజీవులు, అనిల్, మహిపాల్, కుమార్, రత్న, ప్రభాకర్ ఉన్నారు.

అటవీ రక్షణపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకులంలో అడవికి నిప్పు మానవాళికి ముప్పు అనే అంశంపై కౌడిపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి మాట్లాడుతూ చెట్లే మానవ మనుగడకు ఆధారమని, అడవుల మీద ఆధారపడి మానవాళి బ్రతుకుతుందని విద్యార్థులకు తెలిపారు. ప్రజలు తమ ఇతరాత్ర అవసరాల కొరకు అడవులలోకి వెళ్ళినప్పుడు అడవులకు నిప్పు పెడుతున్నారన్నారు. ఈ విధంగా వారు తెలియని తనంతో పెట్టిన ఒక్క నిప్పు రవ్వ దావానంలా మారి వేల ఎకరాలు కాలి బూడిదవుతున్నాయన్నారు. అందువలన సహజంగా మొలకెత్తాల్సిన విత్తనాలు, మొక్కలు, వృక్షాలతో సహా అడవులలో నివసించే పశు పక్ష్యాదులు నాశనమవుతున్నాయన్నారు. అడవులు నశించడం వల్ల మానవ మనుగడ కష్టతరమవుతుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున, రేపటి భవిష్యత్తు బాల బాలికలదే కాబట్టి అడవులను రక్షించే బాధ్యతలో బాల బాలికలు బాధ్యత వహించి తమ తల్లిదండ్రులు పరిసరాలలోని వారికి అడవుల ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఫారెస్ట్ రేంజ్ అధికారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి, డిప్యూటీ రేంజ్ అధికారి రాజమణి, ప్రిన్సిపల్ ఫణి కుమార్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ భవాని ఇతర పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దళితులు అభివృద్ధివైపు ప్రయాణించాలి

- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పిలుపు



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కులము అనే పేరుతో వివక్ష అంటరాని తనం రాజ్యమేలుతుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం మానవులంతా సమానమేనన్నారు. ప్రకృతి అందరికీ సమాన గాలి, సమాన నీడ, సమాన వెలుతురు ఇస్తుందని, మనుషుల మధ్యనే వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీలమని చిన్నచూపు చూసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. దళితులు అభివృద్ధిలో ఎదగాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఉంటే బోరు మోటారు కరెంటు కనెక్షన్ ఇస్తుందని తెలిపారు. అలాగే గ్రామాలలో యువత స్కిల్ డెవలప్మెంట్ వైపు ప్రయాణించాలని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ, యువతకు ఫ్రీ డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానం విదేశీ విద్య కొరకు రూ.25 లక్షల వరకు ఫ్రీ రియంబర్స్‌మెంట్ ఉంటుందని తెలిపారు. కులాంతర వివాహాలకు కార్పొరేషన్ ద్వారా రూ.2.50 లక్షలు అందిస్తామని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌పై ఆన్లైన్ మోసాలపై చెడు అలవాట్లకు దూరంగా నుంచి చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, గ్రామ కార్యదర్శి మమత, డిబిఎఫ్ అధ్యక్షులు దుబాసి సంజీవ్, వార్డెన్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు శ్రీనివాస్, రాజు, రాజ్యం, సాయిలు, నర్సింలు, ఎల్లయ్య, జలంధర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినందున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్ నగర్‌లో "రైతు పండుగ" బహిరంగ సభను నిర్వహించారు. ఈ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు. కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్తున్న వాహనాన్ని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ అన్ని బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ, జడ్పీటిసి,మాజీ ఎంపీపీలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యుఐ, నాయకులు, కార్యకర్తలు, రైతులు ,పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు.

గడప గడపకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు

తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్, జడ్చర్ తండా, నార్లాపూర్ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళాయాత్ర చేరుకున్నది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు టీం లీడర్ సిద్దులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర. అనంతరం, తెలంగాణ ప్రజా పాలనలో పల్లెలోని గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందన్నారు. దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి , కారంగుల మాధవి, శివొల్ల కృష్ణ, జింక దేవదాసు, సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య . టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య, రమేష్, లింగం మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ బయలుదేరిన రైతులు నాయకులు

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారులు రూస్సీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్ లో నిర్వహిస్తున్న రైతు పండుగ సభకు మండలంలోని రైతులు, నాయకులను ఆర్టీసీ బస్సుల్లో శనివారం తరలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సన్నధాన్యముకు రూ.500 బోనస్ అందించి రైతులకు అండగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, ఎర్రోళ్ల మహేష్, పాల్గొన్నారు.

తూప్రాన్ గీతా హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ గీతా హైస్కూలులో విద్యార్థులు శనివారం వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గీత హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు విభిన్న ప్రక్రియల్లో తయారు చేసిన ప్రాజెక్టులు అందరిని ఆలోచింపజేశాయి. పాఠశాల విద్యార్థులు తెలుగు,హిందీ, ఆంగ్లం, గణితం, సైన్స్, కంప్యూటర్ విషయాలకు సంబంధించి ప్రాజెక్టులను తయారు చేసి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన విషయ పరిజ్ఞానంతో పాటు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడమే ఈ ప్రదర్శన ముఖ్యోద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం వల్ల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుతూ రాణించగలుగుతున్నారన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన చేయడానికి విద్యార్థులకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సమీక్ష సమావేశం

-సిద్దిపేట జిల్లాలో త్వరలో కబడ్డీ ఇండోర్ స్టేడియం
-ఎన్‌సీ సంతోష్



నవతెలంగాణ-వర్గల్

రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ పనితీరు బాగుందని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గౌరారం లో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నుంచి అతి చిన్న వయసులోనే రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శివకుమార్ ను ఆయన అభినందించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా క్రీడాకారులకు శాశ్వతంగా కబడ్డీ క్రీడా మైదానంతో పాటు ఇండోర్ స్టేడియం కూడా నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణ, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు,ప్రేమ్ నారాయణ, జాయింట్ సెక్రటరీ మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దీక్షాదివస్ ఫ్లెక్సీ చింపిన వ్యక్తిపై ఫిర్యాదు



నవతెలంగాణ-మద్దూరు


మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష దివాస్ ఫ్లెక్సీని దూల్మిట్ట మండలం బెక్కల్ గ్రామానికి చెందిన ఎర్ర సాయి కుమార్, అనే వ్యక్తి చించివేయడంతో అతనిపై మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ దీక్ష దివాస్ ఫ్లెక్సీలో మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, ఫోటో లేనందుకు కావాలనే ఎర్ర సాయి కుమార్‌తో ఎంపీపీ ఫ్లెక్సీని చింపి వేయించారని ఆరోపించారు. దీక్షా దివాస్ ఫ్లెక్సీ చింపిన సాయికుమార్, పై అతనికి సహకరించిన మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, పై క్రమశిక్షణ చర్యలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎండి షకీల్, ఎండి గోరే, పుప్పాల బాలస్వామి, అబ్బు షరీఫ్, ముఖసిర్ ,తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట-భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన బుచ్చగారి చంద్రశేఖర్ ఆపరేషన్ గురించి రూ. రెండు లక్షల 50 వేల ఎల్ఓసిని బాధితుని భార్య బుచ్చగారి మౌనికకి అందజేసిన కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆయంలో పేద ప్రజల ఆరోగ్యం మెరుగు కోసం ఎన్నో ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 108 సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి, మమ్ము గౌడ్, జీడిపల్లి రమేష్, తేజ రంగమయిన రాజు, బుచ్చగారి రాములు, జుట్టు నవీన్, రేపాక మహేష్, తదితరులు పాల్గొన్నారు.


పీపీఎల్ భాగస్వామ్యం కోసం వినతిపత్రం



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం నియమించే పాఠశాలల పర్యవేక్షణ కమిటీల్లో పీపీఎల్ బాగాస్వామ్యం ఉండాలని ప్రోగ్రెసివ్ పేరేంట్ లీగ్ కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం లోని కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్‌కు పీపీఎల్ కమిటీ సభ్యులు వినతిపత్రమందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మెట్ల శంకర్, పీపీఎల్ నాయకులు కల్లాడి సంజీవ్, దప్పు భాగ్య, పోతరాజు జమున, పొన్నాల నర్సింలు, బెజ్జంకి తిరుపతి, పోతరాజు ప్రకాశ్, స్వేరో నెట్వర్క్ అధ్యక్షులు ఉప్పులేటి బాబు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయికి వాటర్ లీకేజీ సిగ్నల్ ఎంపిక



నవతెలంగాణ-సిద్దిపట

52వ సిద్దిపేట జిల్లా ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్లో భాగంగా మిషన్ భగీరథ వాటర్ లీకేజీ సిగ్నల్స్ను ఆడియో రూపంలో అందజేసే విధానంలో జిల్లా ప్రథమ బహుమతి పొంది, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్ సురేందర్ రెడ్డి, దేవయ్యలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన శ్రీ వర్షిని తయారు చేసిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థినీ శ్రీ వర్షిని మెమొంటో, సర్టిఫికెట్ అందుకోవడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందించారు.


మధ్యాహ్న భోజన పరిశీలన..



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలను శనివారం మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి నాయకులు బోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని అందించాలని నిర్వాహకులకు నాయకులు సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, జనాగం శంకర్, నాయకులు మధు సూదన్ రెడ్డి, జెల్లా ప్రభాకర్, భైర సంతోష్, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

కస్తూర్బాను సందర్శించిన ఫోర్ మెన్ కమిటీ



నవతెలంగాణ-మద్దూరు

ఇటీవల గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు అస్తవ్యస్త గురవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఫోర్ మెన్ కమిటీని వేశారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఫోర్ మెన్ కమిటీ అధికారులు తహసీల్దార్ రహీం, ఎంపీడీవో రామ్మోహన్, ఎంఈఓ వరదరాజు, డాక్టర్ రజిత, లు శనివారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు ఇస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని ఎస్ఓ స్వప్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల వెనకాల ఉన్న మురికిగుంటను పరిశీలించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఫోర్ మెన్ కమిటీ అధికారులు తెలిపారు.

మాలల సింహ గర్జనకు తరలిరావాలి

-మాల మహానాడు మండలాధ్యక్షులు రూపేశ్ పిలుపు

నవతెలంగాణ-బెజ్జంకి

హైదారాబాద్ ఫరేడ్ మైదానంలో నేడు నిర్వహించనున్న మాలల సింహగర్జన సభకు మాలలందరూ తరలిరావాలని మాల మహానాడు మండలాధ్యక్షులు సంగెం రూపేశ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాలల అస్థిత్వానికి పొంచివున్న ప్రమాదకరమైన స్థితులకు పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ప్రతి ఒక్కరూ సింహగర్జన సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని రూపేశ్ కోరారు.

-మాలల సత్తా చాటాలి:రాసూరి మల్లికార్జున్

నేటి మాలల సింహ గర్జన సభకు మాలలు పెద్ద ఎత్తున హజరై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మాలల సత్తా చాటాలని మాల సంఘాల రాష్ట్ర నాయకుడు రాచూరి మల్లికార్జున్ పిలుపునిచ్చారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్దూరు మండలంలోని వంగపల్లి, వల్లంపట్ల, రెబర్తి, గ్రామాలలో ఉన్న పోలింగ్ బూత్‌లను మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారాజు, పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

-పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

సమాజంలో ఎవరి హక్కులను భంగం కలిగించ వద్దని, పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ అనంతరెడ్డి అన్నారు. శనివారం అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. బడి, గుడి అందరికీ సమానమేనని వాటిల్లోకి ఎవరైనా పోవచ్చని తెలిపారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో కలిసి ఉండాలన్నారు. గ్రామ ప్రజలందరూ ఐక్యతతో శాంతియుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయభాస్కర్, ఎంపిడిఓ జయరాం నాయక్, ఎంపివో మోహన్ నాయక్, ఆర్ఐ యాదగిరి, ఏపీఓ ప్రభాకర్, కార్యదర్శి నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గ్రామస్తులు కొమ్ముల పర్శరాములు, ఓగులవేణి నిర్మల, తదితరులు, పాల్గొన్నారు.

కాలం చెల్లిన సరుకులు వాడితే కఠిన చర్యలు


- జిల్లా కలెక్టర్ మన చౌదరి



నవతెలంగాణ-కొండపాక

గురుకుల పాఠశాలలో కాలం చెల్లిని సరుకులు వాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉన్నారు. శనివారం సాయంత్రం కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారి ప్రక్కన గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల(గొల్లపల్లి)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ గురుకులం భవనం అద్దె భవనంలో నిర్వహిస్తున్నట్లు ఇందులో 500 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కి తెలిపారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. కిచెన్ కూరగాయలను, స్టోర్ గదిలో బియ్యం పప్పులు ఇతర వంట సామాగ్రి పాడవకుండా సెప్టి మెతడ్స్ పాటించాలని సూచించారు. కాలం చెల్లిన సరుకులు, బియ్యం నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అలాగే విద్యార్థులకు రుచికరంగా వండాలని సిబ్బందికి తెలిపారు. సాయంత్రం స్నాక్స్‌లో భాగంగా అటుకులను రూచి చుశారు. అన్నం కూరగాయలు, మెను ప్రకారం మంసాహారం కూడా అందించాలని తెలిపారు. వంటలో ఎలాంటి పోరపాట్లు రాకుండా వంట సిబ్బందికి విద్యార్థులకు భోజనం, చదువు విషయంలో ఎలాంటి చిన్న సమస్య ఎదురైన వెంటనే పరిష్కారించాలని ప్రిన్సిపాల్ ఇతర అధికారులను ఆదేశించారు.

డ్రగ్స్ నిషేధంపై శాఖల సమన్వయంతో సదస్సులు



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

రోడ్డు ప్రయాణాలు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగ నిషేధం పై అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ తెలిపారు. శనివారం (ఐడీఓసీ) కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రహదారుల వెంట స్పీడ్ బ్రేకర్లు, చెట్ల పొదలు లేకుండా తొలగించాలని, ఇంకా తొలగించవలసినవి ఉన్నట్లు గుర్తించినట్లయితే వారంలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు, రద్దీ ప్రాంతాల్లో బస్సులు, ఇతర వాహనాలను ఆపడం లేదా పార్కింగ్ చేయడం వంటివి జరగకుండా ఆర్టీసీ, పోలింస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల్లో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. జిల్లాలో బయటి ప్రాంతాల నుంచి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈఈ బి.మనోహర్, ఏసీపీ మధు, జిల్లా వైద్యాధికారి డా పల్విన్ కుమార్, ఎన్‌హెచ్ డీఈఈ డి. అన్నయ్య జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, ఇతర పోలీస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభకు తరలిరండి







నవతెలంగాణ-కొండపాక

డిసెంబర్1న గజ్వేల్ పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు హమాలీ, రైతులు, కూలీలు, తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. శనివారం వెలికట్ట, మాత్ పల్లి, కొనాయిపల్లి, మంగోల్, మేదినిపూర్, గ్రామాల హమాలీ కార్మికుల, రైతు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1, 2తేదీలలో పార్టీ సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతున్నాయని 1వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో ప్రజలు,కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు.1న బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ, రాష్ట్రఅధ్యక్షులు చుక్క రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, సీఐటీయూ, రాష్ట్రఅధ్యక్షులు చుక్క రాములు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బి.కొమురయ్య, నాయకులు కొమురవెల్లి కనకయ్య, మీస అయిలయ్య, యం.పోశయ్య, హమాలీ వర్కర్స్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య,పెరుగు శ్రీనివాస్, జంగిటి కనకయ్య, బర్మ యాదయ్య, అశోక్, సాయి, దాసరి స్వామి బిక్షపతి మల్లయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

నేటి నుంచి గజ్వేల్ పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని శబాష్ గూడెం, నాగపురి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, కడవేరుగు తదితర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడేండ్ల నుంచి జిల్లాలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన పోరాటాలను స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మహాసభలలో చర్చించనున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను రూపకల్పన చేసేందుకు మహాసభలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో జిల్లా సమగ్రా భివృద్ధికి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభల జయప్రదానికీ జిల్లాలోని , కార్మిక, కర్షక, విద్యార్థిని, విద్యార్థులు, మేదావుల తోపాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, సీనియర్ నాయకులు మోకు దేవేందర్ రెడ్డీ, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు దండ్ల రమేష్, గందాల బాలు, దాసరి కనకయ్య, బొడ్డు ప్రకాష్, బండకింది సంపత్, కొమురయ్య, గర్నేపల్లి చెంద్రం, సీఐటీయూ నాయకులు శ్రమైర్, రవి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

డిసెంబర్ 1న గజ్వేల్ పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఎండి షఫీ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రేబర్తి, వంగపల్లి, వల్లంపట్ల, గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం పోరాడే పార్టీ సీపీఐ(ఎం) అని తెలిపారు. ప్రజల కోసం తీసుకునే నిర్ణయాల కోసం ఏర్పాటు చేసే జిల్లా మహాసభలను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారదాసు కనకయ్య, విజయ్, హమాలీ కార్మికులు, సీపీఐ(ఎం) కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవంపై చిన్న చూపు..!

- కింది స్థాయి సిబ్బందిని పంపించి చేతులు దులుపేసుకుంటున్న అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

పౌరుల హక్కులకు ఎవరు భంగం కలిగించకుండా ఉండేందుకు ప్రతినెల చివరి రోజు దళితవాడల్లో ఏర్పాటు చేసే పౌర హక్కుల దినోత్సవం పై మండల స్థాయి అధికారులు చిన్న చూపు చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పౌర హక్కుల దినోత్సవానికి హాజరు కావలసిన తహసీల్దార్లు, ఎస్సై, హాజరు కాకపోవడం పట్ల పౌరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పౌర హక్కుల దినోత్సవానికి హాజరు కాకుండా తమ కింది స్థాయి సిబ్బందిని పంపించడం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు. మండల స్థాయి అధికారులు పౌర హక్కుల పై ప్రజలకు వివరిస్తే ప్రజలకు క్షుప్తంగా అర్థమవుతుంది. కిందిస్థాయి సిబ్బంది పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన కల్పించినా కూడా ఎవరు అంత పట్టించుకోరు. ఇప్పటికైనా పౌర హక్కుల దినోత్సవం మండల స్థాయి అధికారులు హాజరుకావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మండలం లోని నర్సాయ పల్లి, గ్రామంలో శనివా రం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, ఏఎస్ఐ విజయ్ కుమార్, రెవెన్యూ అధికారి వెంకటేష్, పాల్గొన్నారు.

ప్రజాపాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట



నవతెలంగాణ-మర్కుక్

ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ దామరకుంట గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం ఆయన దామరకుంటలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలును ప్రజలకు వివరించాలన్నారు. అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి ఇంట్లో గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గత పదేండ్లలో సిలిండర్ ధర రూ.1200 అయ్యిందని, ప్రజాపాలన ప్రభుత్వం రూ.500 గ్యాస్ సిలిండర్ ఇస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. మిగిలిన వాళ్లకు డిసెంబర్‌లో తప్పకుండా రుణమాఫీ అవుతుందన్నారు. మహిళాసంఘాలను ప్రోత్సహించి మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. పేదల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

వైకుంఠ దామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట బై పాస్ రోడ్డులో గల ప్రశాంత్ నగర్ పరిధిలోని వైకుంఠ దామాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ, వైకుంఠ దామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట వైకుంఠ ధామమును గత ప్రభుత్వం లో రూ.2కోట్లతో అభివృద్ధి చేసుకున్నామని, వైకుంఠ ధామం అంటే దుర్వాసన, అపరిశుభ్రతతో ఉన్న స్మశాన వాటికను సంస్కార వంతంగా తీర్చి దిద్దామని, ఇది వైకుంఠ ధామం కాదు ఒక పార్క్ మాదిరిగా తయారు చేసుకున్నామన్నారు. రోజు మార్నింగ్ వాకింగ్, యోగ ఇతర సమావేశాలు చేసుకొనే విలుగా అభివృద్ధి చేసుకున్నామని, అంతిమ సంస్కారం వచ్చే వారికి బాధను మరిచె పోయే విధంగా ఒక ఆహ్లాద భరిత వాతావరణం ఉండేల వైకుంఠ ధామం ఉందన్నారు. దీని నిర్వహణ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులకు మరి కొన్ని సూచనలు కుడా చేశారు. ప్రజలకు అవసరం అయ్యే విధంగా అన్ని వసతులు ఉండేల చుడాలని చెప్పారు. ఇంత బాగా నిర్వహణ చేయడం పట్ల కమిటీ అధ్యక్షులను కమిటీని అభినందిస్తు శాలువాతో సత్కరించారు. స్వచ్ఛందంగా మీరు చేస్తున్న ఈ సేవ ఎంతో పుణ్యమని, నా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీని విమర్శించే స్థాయిలేదు

- ఎమ్మెల్యే కవ్వంపల్లికి బోనగిరి ప్రభాకర్ సూచన
- ఆర్ఎస్పీపై బురదజల్లడం మానుకోవాలని హెచ్చరిక



నవతెలంగాణ-బెజ్జంకి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉద్యోగ విధుల పరంగా, ఉద్యోగానికి వీఆర్ఎస్ ప్రకటించిన అనంతరం బడుగులకు చేసిన సేవలు ఎమ్మెల్యే ఎన్నికవ్వకముందు కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన సేవలు ప్రజలకు సుపరిచితమేనని, ఆర్ఎస్పీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కవ్వంపల్లికి లేదంటూ మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు బోనగిరి ప్రభాకర్ సూచనప్రాయంగా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత శిఖరాలను అదిరోహించేల ప్రోత్సాహకమందించిన ఘనత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దని, ఎమ్మెల్యేగా ఎన్నికవ్వకముందు ఎందరూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు, విద్యార్థులకు ప్రోత్సాహకమందించారో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించాలని ప్రభాకర్ కోరారు. ప్రత్యేకాధికారుల పాలనలో అధికారులను అణచివేసి, నాయకులతో పరిపాలన సాగిస్తున్న సత్యనారాయణ ఆర్ఎస్పీపై బురదజల్లడం మానుకోవాలని ప్రభాకర్ హెచ్చరించారు. గురుకులాల్లో బోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతతకు గురవుతున్న సంఘటనలపై ప్రజల దృష్టి మరల్చి ఆర్ఎస్పీపై బురదజల్లడం సమంజసం కాదని, ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పేసుకుంటున్న మీరు గురుకులాల్లో చోటుచేసుకున్న సంఘటనలపై విచారణ చేపట్టి తగిన చర్యలు చేపట్టేల వ్యవహరించాలని ఎమ్మెల్యేను ప్రభాకర్ ప్రకటనలో కోరారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి





నవతెలంగాణ-మద్దూరు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జనకు హలో మాల ఛలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మద్దూరు మాల మహానాడు మండల అధ్యక్షులు బొప్పా నాగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల ఐక్యతను డిసెంబర్ 1న చూపిస్తున్నామని తెలిపారు .హైదరాబాదులో నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు ప్రతి ఒక్క మాల కుల బాంధవులు కుటుంబ సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-కొండపాక

డిసెంబరు 1న నిర్వహించే మాల సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య , పాల శంకర్ కోరారు. శనివారం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. హైదరాబాదులో పెద్ద ఎత్తున సింహ గర్జన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని రకాలుగా అన్యాయం చేస్తూ, మాలలను చిన్నచూపు చూస్తూ వారికి అవకాశాలు దక్కకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని మాలలంత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జక్కుల రాజేష్, ఎర్ర కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం







నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు చేర్యాల ప్రాంతంలో బంద్ విజయవంతం అయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజులు నుంచి రోజుకు ఒక పాఠశాల, రోజుకొక హాస్టల్, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి ఆసుపత్రి పాలవుతున్నారని, ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మృతి చెందారని తెలిపారు. ఫుడ్ పాయిజన్ జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మైసంపల్లి రాహుల్, రవితేజ, పుర్మ రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంధు విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌ను నిరసిస్తూ విద్యాసంస్థల బందును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజులు రోజుకు ఒక పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారని అన్నారు. విద్యార్థులు మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని కోరారు. నాణ్యమైన భోజనం అందించకుంటే ఎస్ఎఫ్ఐ, వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రవీణ్, అరుణ్, అజయ్, నవదీపు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టినటువంటి బంద్ విజయవంతమయిందని తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజులు నుంచి రోజుకు ఒక పాఠశాలలో రోజుకొక హాస్టల్లో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పిటల్ పాలై, ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మరణించారని తెలియజేశారు. ఫుడ్ పాయిజన్ అయితున్న ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కార్యదర్శి నాయిని సాగర్ పట్టణ నాయకులు స్వామి, జి. స్వామి, పాల్గొన్నారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 01 డిసెంబర్ 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో తాళం వేసి ఉన్న ఓ ఇంటిలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరగడంతో రోడ్డున పడ్డ కుటుంబానికి మాజీ మంత్రి హరీశ్‌రావు అండగా నిలిచారు. జ్యోతి-రాజుల ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగగా, ఇంటిలోని బట్టలు, నిత్యవసర వస్తువులు, ఇంటి పైకప్పు తోపాటు దాచుకున్న డబ్బులు కూడా కాలి బూడిద అయ్యాయి. దీంతో కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న హరీశ్‌రావు బాదిత కుటుంబానికి పార్టీ నాయకుల ద్వారా తక్షణ నగదు సహాయం అందించడంతోపాటు, నిత్యవసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సంపత్ రెడ్డి, నాయకులు పాల సాయిరాం, రాములు, భూపేష్, కనకరాజు, సాయి ప్రేమ్, రాజు, నరేష్, ఆకాశ్, పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు

నవతెలంగాణ-దుబ్బాక



ప్రభుత్వ అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ హెచ్చరించారు. శనివారం అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామంలో ఓ రైతుకు చెందిన పొలం వద్దనున్న రూ.10 వేల విలువైన రెండు దుర్షన్ చెట్లను నరికివేసిన కలప దళారులకు దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ ఆదేశాల మేరకు మూడింతల జరిమానాను విధించడం జరిగిందని, అట్టి కలపదుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. కలప వ్యాపారస్తులు ఎలాంటి చెట్లను నరికివేయాలన్నా ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు.ఆయన వెంట బీట్ ఆఫీసర్ వెంకటేష్ ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన రవీంద్ర విద్యార్థిని ప్రాజెక్టు

నవతెలంగాణ-సిద్ధిపేట



గత మూడు రోజులుగా సిద్దిపేటలో జరుగుతున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన 2024లో స్థానిక రవీంద్ర హై స్కూల్ విద్యార్థిని వైష్ణవి యొక్క ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ హరి కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టైర్ కేస్ క్లైమింగ్ ట్రాలీ అనే అంశం పైన ప్రాజెక్టు రూపకల్పన చేసి, అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్రస్థాయికి ఎంపికయిందని, ముగింపు సభలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, డీఈవో శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్, బహుమతి అందుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు శ్యాం కుమార్, కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

చెకుముకిలోశ్రీవాణి స్కూల్‌కు మొదటి బహుమతి

నవతెలంగాణ-సిద్ధిపేట



జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షల్లో సిద్దిపేట పట్టణం భారత్ నగర్‌లోని శ్రీవాణి స్కూల్ విద్యార్థులు కె.కావ్య, ఎస్ .అనిరుద్ రెడ్డి, జి. మనిరాజ్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి ఎంపికైనారని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలపైన అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 14, 15, 16 ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటో అందించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంఘాలు నుంచి వినతులకు ఆహ్వానం

-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి షేక్ అహ్మద్

నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వెనుకబడిన తరగతులు జిల్లా ఆఫీస్ జిల్లా అధికారిలి అహ్మద్ షేక్ శనివారం పత్రిక ప్రకటనలో.. తెలంగాణ వెనుకబడిన తరగతుల డేడికేటెడ్ కమిషన్ అధ్యక్షులు శ్రీభూసాని వెంకటేశ్వర్లు, రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను గుర్తింపునకు పేర్కొనే అంశముపై నియమించడం జరిగింది. ఈ విషయంలో ఆసక్తి కలిగిన పార్టీల నుంచి సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలు సమర్పించవలసిందిగా, తదనుగుణంగా వివిధ ప్రాంతాలలో బహిరంగ విచారణలు నిర్వహించాలని భావించింది. ఇందుకు అనుగుణంగా బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ కుల పెద్దలు, స్వచ్ఛంధ సంస్థలు, కుల సంఘాలు సంక్షేమ సంఘాలు తదితర వినతులు సమర్పించవల్సిందిగా కోరడమైనది. ఇట్టి బహిరంగ చారణ తేదీ డిసెంబర్ సంగారెడ్డి జిల్లాలోని, జిల్లా పరిషత్ మీటింగ్ హాల్, సంగారెడ్డి నందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తీసుకోబడును.

వివాహం కావడంలేదని చెరువులో దూకి ఆత్మహత్య

నవతెలంగాణ-మిరుదొడ్డి



అంగవైకల్యంతో మతిశిమిస్తాం సరిగా లేక వివాహం కాకపోయేసరికి ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రుద్రారం గ్రామం అక్బర్ పేట-భూంపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పోతారం నవీన్ అనే యువకుడు రుద్రారం గ్రామ శివారులో గల రెడ్డి వారి కుంటలో మునిగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు అయితే నిన్న ఉదయం నడకకు వెళ్తానని వచ్చి చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శనివారం 12 గంటల సమయంలో రెడ్డి వారి కుంటలో డెడ్ బాడీ లభ్యమయింది. పంచామని నిర్వహించి దర్యాప్తు ప్రారంభించారు.

సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానంలో దామరకుంట విద్యార్థి

నవతెలంగాణ-మర్కుక్



సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ -జూనియర్ విభాగంలో ఆరోగ్యంకు సంబంధించిన ట్రేడ్మిల్ ఐటమ్ (ఎనర్జీ లేకుండా) నడిచే పరికరాన్ని తయారు చేసిన కీర్తన దామరకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 6వ తరగతి , ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కీర రఘోతం రెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మర్కుక్ మండల విద్యాధికారి వెంకట రాములు జిల్లాస్థాయి జూనియర్ సైన్స్ ఫెయిర్ విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన కీర్తనకు గైడ్ టీచర్ శ్రీ బ్రాహ్మయ్యకు అభినందించారు.

మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలి

నవతెలంగాణ-కొండపాక



పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో మెనూ ప్రకారం అందించాలని కుకునూరుపల్లి మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు. మండలంలోని తిప్పారం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు శుచి శుభ్రతతో వంటలు చేసి అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తిప్పారం ఉన్నత పాఠశాల ప్రార్థన సమయంలో పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ బహదూర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రవి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ భ్రమే..!

నవతెలంగాణ-మిరుదొడ్డి



దేశ ప్రధానమంత్రి ఎస్సీ వర్గీకరణ పేరున అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని చూస్తే అది భ్రమే అవుతుందని జాతీయ మాల మహానాడు మిరుదొడ్డి మండల అధ్యక్షులు దార స్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి, మద్దేల రాజేశం, సూకూరు లింగంలు అన్నారు. మిరుదొడ్డిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని చూస్తే మాల జాతి ఆయా రాజకీయ పార్టీలను క్షమించదని హెచ్చరించారు. ఆయా రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ఎస్సీలు ఒక్కటే అన్న విషయాన్ని మర్చిపోకూడదు అని హెచ్చరించారు. బీజేపీ ఇదే విధంగా వ్యవహరిస్తే రాబోవు రోజుల్లో మాల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. నేడు జరిగే సింహ గర్జనకు మాలలు ప్రతి ఒక్కరు హాజరు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు న్యాయ జిల్లా నాయకులు కుమార్ స్వామి మహేష్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజా పాలన విజయోత్సవాలు విజయవంతం చేయాలని మున్సి పల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం అత్యవసర సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించి ఆమోదిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఒకటి నుంచి 9 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమాలు ప్రతి వార్డులో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై చర్చాంశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గోల్కొండ నరసయ్య, వైస్ చైర్మెన్ జకీర్ పాల్గొన్నారు.

వరి అవశేషాలను కాల్చడంతో కాలుష్యం

- తోర్నాల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-తొగుట



వరి అవశేషాలను పంట పొల్లలో కాల్చివేయడం వలన గాలి కాలుష్యంతో పాటు మొక్కలోని పోషకాలు కోల్పోతాయని తోర్నాల వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టరు ఎస్. శ్రీదేవి తెలిపారు. శనివారం ఘనాపూర్ గ్రామంలో తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రం అధ్వర్యంలో శాస్త్ర వేత్త డాక్టరు పల్లవి, జే.విజయ్‌లతో కలిసి వరి అవశేషాలు కలియ దున్ని ప్రొద్దు తిరుగుడు సాగు చేసే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ వరి అవశేషాలను పోలం లో కలియదున్ని ప్రొద్దు తిరుగుడు సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. శ్రీడ్డేర్ యంత్రం ద్వారా వరి కోయకాలు ముక్కలుగా చేయడంతో మొక్కలోని పోషకాలు నేలలో చేరుతాయన్నారు. యాంత్రికరణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పంటల వైవి ధ్యీకరణలో నూనెగింజల పాత్ర, ప్రత్యామ్నాయ పంటల, వరి మాగాణులలో నూనెగింజల పంటల ఉత్పత్తి గురించి క్లుప్తంగా తెలిపారు. జీరో టిల్లేజ్ పద్ధతిలో ప్రొద్దుతిరు గుడులో కలుపు నివారణ, నీటి యాజమాన్యం గురించి రైతులకు వివరిం చారు. రైతుల సందేహాలకు శాస్తవేత్తలు సమాధానాలు తెలిపారు. చివరిలో రైతులు పొలా లను సందర్శించి ప్రథమశ్రేణి క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతులకు ప్రొద్దుతిరుగుడు విత్తనం అందజేసారు. ఈ కార్యక్రమంలో శాస్తవేత్త డాక్టర్ డి. శ్వేత, ఘణాపూర్ గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్, పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. శనివారం గజ్వేల్ మండలం బేజుగమలో దళిత భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచోద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారానే అన్ని కుల వర్గాలకి రాజకీయ రంగంలో ఆమోదించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ తుంగలో తొక్కేసిందన్నారు. అణగారిన వర్గాల బహుజన పిల్లలు ఎస్సీ, బీసీ హాస్టల్ చదువుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే ఇబ్బందులకు గురవుతుందన్నారు. చనిపోయిన విద్యార్థుల మరణాలకి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. తెలంగాణ గురుకుల హాస్టల్స్‌లో ఉండాల్సిన కనీస వసతులు లేవన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి ద్వారా అయినా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని దళిత బహుజన ఫ్రంట్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షించిన ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రదర్శనశాల

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర ప్రభుత్వం అమిస్తాపూర్ గ్రామంలో మూడు రోజుల పాటు (28-30 నవంబర్ 2024) రైతు పండుగ కార్యక్రమం నిర్వహించారు. ప్రదర్శన శాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు , స్థానిక జిల్లా మంత్రి జూపల్లి కృష్ణ రావు ప్రారంభించారు. ప్రదర్శన శాలను సందర్శించిన ప్రముఖులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్న రెడ్డి , జాతీయు కిసాన్ సెల్ ఉపాధ్యకులు కోదండ రెడ్డికి ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డా దండా రాజి రెడ్డి , పరిశోధన సంచాలకులు డా లక్ష్మి నారాయణ , డా సురేష్ అధిపతి దక్షిణ తెలంగాణ మండలం ప్రదర్శన వివరాలను తెలియజేశారు. ఈ ప్రదర్శనశాల రైతులకు కొత్త వంగడాలు, సరికొత్త సాంకేతికత గుర్తు తెలియజేస్తుందని రైతులకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ప్రదర్శన శాల అందరిని విశేషంగా ఆకర్షించింది. ప్రదర్శనశాలలో అధిక దిగుబడి ఇచ్చే కూరగాయలు, నాణ్యమైన పండ్లు, ఆకర్షణీయమైన పూలు, సుగంధ మరియు సువాసన మొక్కలు, విశ్వవిద్యాలయం అభివృద్ధి పరిచిన కొత అనంతర సాంకేతిక పరిజ్ఞానం ప్రదర్శించారు. రైతు పండుగలో భాగంగా ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డా అనితకుమారి, డా సుచిత్ర, డా జ్యోతి, డా కృష్ణవేణి కూరగాయలు, పండ్లు పువ్వులు, సుగంధ, సువాసన మొక్కల సాగులో అధిక దిగుబడులు పొందేందుకు చేపట్టవలసిన యాజమాన్య చర్యల గూర్చి రైతులకు తెలియజేశారు. విశ్వవిద్యాలయం ఉత్పత్తి చేసిన కూరగాయ విత్తనాలను రైతులు అధికంగా కొన్నారు. విశ్వవిద్యాలయం ముద్రించిన ప్రచురణలు రైతులకు ఉచితంగా అందజేశారు.

నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలి







నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వ పాఠశాల,హాస్టల్‌ల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని, విద్యా శాఖ మంత్రిని నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం లేకపోవడం, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కలుషిత ఆహారాన్ని తినడం వల్ల అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వల్ల, హాస్టల్లో సరైన వసతులు లేక ఆరుబయటే వండుతుంటే ఆహారం కలుషితం అవుతుందని, మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని ఫుడ్ పాయిజన్‌కు గురై మరణించిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ లో భాగంగా చేర్యాల ప్రభుత్వ పాఠశాలలు, మద్దూరు మండలంలోని నర్సాయిపల్లి, గాగిలాపూర్ తదితర గ్రామాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం విస్మరించడం తగదని ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షులు సంగెం మధు మండ పడ్డారు. గురుకుల, కేజీబీవీ, ఆశ్రమ వసతి గృహాల్లో మధ్యాహ్న బోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతతకు గురవుతున్న సంఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తలపెట్టిన పాఠశాలల బంద్ శనివారం మండలంలో పరిపూర్ణమైంది. ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థి లోకాన్ని ఏకతాటికి తీసుకువచ్చి ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని మధు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టినటువంటి బంద్ శనివారం విజయవంతం జరిగిందని వారు తెలిపారు. దాని అనంతరం యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలల నుంచి రోజుకు ఒక పాఠశాలలో రోజుకొక హాస్టల్లో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పిటల్ పాలై, ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మరణించారని తెలియజేశారు. ఫుడ్ పాయిజన్స్ జరుగుతున్నప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని కోరారు. మౌలిక వసతులు కల్పించాలని కోరారు. లేని పక్షంలో వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సింగటం రంజిత్, తిమ్మాపురం కార్తీక్, దినేష్, సందీప్ విద్యార్థులు పాల్గొన్నారు

ఎరుపెక్కిన గజ్వేల్

- నేడు గజ్వేల్‌లో సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా మహాసభలు

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజా ఉద్యమాల ఊపిరిగా నిరంతరంగ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలకు గజ్వేల్ పట్టణంలో కోలాభిరామ్ గార్డెన్ వేదిక కానున్నది. పట్టణంలోని నేడు, రేపు జరగనున్న మహాసభలకు జయప్రదం చేసేందుకు పార్టీ క్యాడర్ సర్వం సిద్ధం చేసింది. గజ్వేల్ పట్టణంలో ఎర్ర జెండాలతో నిండిపోయింది. ఎక్కడ చూసిన అడుగడుగున ఎర్ర రంగుతో పట్టణం ఎరుపెక్కింది. సిద్ధిపేట జిల్లా నలుమూల నుంచి పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాలు భారీ ఎత్తున తరలిరానున్నాయి. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తోపాటు పలువురు నాయకులు పాల్గొంటారు. ఉదయం భారీ ర్యాలీ నిర్వహించనున్నారు.

డివిజన్‌తోపాటు నియోజకవర్గం ఏర్పాటుకు కృషి చేస్తా..

- కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రెవిన్యూ డివిజన్ తోపాటు నియోజకవర్గం ఏర్పాటుకు కృషి చేస్తానని కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హామీనిచ్చారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంగడి బజార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రజా సంకల్ప దీక్ష నిర్వహించారు. దీక్షలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉందని అలాంటి చరిత్ర మరుగున పడిపోవడానికి ముఖ్య కారణం డీ లిమిటేషన్ లో నియోజకవర్గాన్ని విచ్ఛిన్నం కావడానికి ప్రధాన కారణం అప్పటి ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అని అన్నారు. డి లిమిటేషన్ కమిటీలో రాష్ట్రం నుంచి సభ్యులుగా ఉండి వారి స్వార్థ రాజకీయం కోసం ఈ నియోజకవర్గాన్ని ముక్కలుగా చేసి ఈ ప్రాంత అభివృద్ధి కాకుండా అడ్డుకున్న చరిత్ర వారిదన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దూల్మిట్ట ప్రాంతాలను సిద్ధిపేటలో కలుపుకొని మాజీ మంత్రి హరీష్ రావు ఇక్కడి సంపద, నీళ్లను, నిధులను తన ప్రాంతానికి ఎత్తుకెళ్లారని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేర్యాలను డివిజన్ ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు చేసినవారిలో నాతో పాటు అప్పటి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు జనగామ లో జరిగిన బహిరంగ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్యాల డివిజన్ ప్రస్తావన తీసుకువచ్చారని కచ్చితంగా రానున్న రోజుల్లో సబ్బండ వర్గాల మద్దతుతో చేర్యాల డివిజన్ తోపాటు నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ ఆర్.పరమేశ్వర్, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత-వెంకటాచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి





నవతెలంగాణ-తొగుట

పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన మండల స్థాయి నిరసన దీక్షలో భాగంగా మండల వనరుల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు కోసం పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. తక్షణమే పేస్కేల్ అమలు సాధనకై కోసం ఒక రోజు మండల స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 1. రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరికీ పేస్కేల్ అమలు చేయాలని, 2. రీ ఎంగేజ్ విధానాన్ని తొలగించాలన్నారు. 3. అన్ని ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ ను కల్పించి, 4.పీటీఐలకు మిగతా సమగ్ర శిక్ష ఉద్యోగుల వలె 12 నెలల వేతనం చెల్లించాలని అన్నారు. 5. జీవిత బీమా, ఆరోగ్య బీమా రూ. 10 లక్షలు, పదవి విరమణ బెనిఫిట్స్ రూ. 10 లక్షలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో ఏంఐఎస్ టి.రాజు, కేజీబివి స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, సీఆర్టీలు ఏ. స్వర్ణలత, అనురాధ, ప్రియాంక, వై. వెంక టస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం దౌల్తాబాద్ మండల అధ్యక్షులు అక్కం శేఖర్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో విద్యాధికారి గజ్జల కనకరాజుకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏండ్ల నుంచి సమగ్ర శిక్షలో చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగంలో ఉండి మృతి చెందిన ఉద్యోగులకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గాడి రాజు, సంఘ సభ్యులు పెంటయ్య, నగేష్, చంద్రమౌళి, మల్లేశం, కేజీబీవీ సిబ్బంది మమత, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉద్యమకారులను మోసం చేసిన ఘనత కేసీఆర్దే..

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



ఉద్యమకారులను మోసం చేసిన ఘనత కేసీఆర్ కే చెల్లుతుందని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా చేపట్టిన మలి దశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులను కాకుండా, ఇతర పార్టీ నుంచి వలస వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత నిచ్చి, పదేండ్లల్లో అసలైన ఉద్యమకారులను కేసీఆర్ మోసం చేశారని, ఆ ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి 2023 వరకు రాష్ట్రంలోని అన్ని వర్గాల కంటే కల్వకుంట్ల కుటుంబమే ఎక్కువగా లాభం పడిందని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కొంపటిగా మార్చి, లక్షల కోట్లు దోచుకు తిన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే ఇచ్చిన హామీలను పక్కగా నెరవేర్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి అట్టడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని, ఆయన ఒక ప్రణాళిక ద్వారా ముందు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర మైనారిటీ నాయకులు కాలీముద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చి రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాస అంజన్న, జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు, కొంగ సాంబమూర్తి, రాములు, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఏరాబోలు రాజిరెడ్డి, కర్ణాకర్, జనార్ధన్ రెడ్డి వనజ, నవీన్ ముదిరాజ్, అరవింద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రేషన్ డీలర్ రాష్ట్ర నాయకులు

- రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కారించండి
- డీలర్ల రాష్ట్ర నాయకులు నాయికోటి రాజు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



రేషన్ డీలర్ల ప్రధాన సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారి జీవితాల్లో వెలుగు నింపాలని రేషన్ డీలర్ల రాష్ట్ర నాయకులు నాయికోటి రాజు అన్నారు. శనివారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రికి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చాలీచాలని కమిషన్లతో డీలరు ప్రజా పంపిణీ వ్యవస్థ చేస్తున్నారని గుర్తుకు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన డీలర్ల బతుకులు మాత్రం చిగురించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేసిన రేషన్ డీలర్ శ్రమను గుర్తించాలని కోరారు. వెంటనే గౌరవ వేతనం రూ.300 కమిషన్ అమలు చేయాలని కోరారు. వెంటనే మంత్రి స్పందిస్తూ రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెరవేరుస్తుం దన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా రేషన్ వ్యవస్థ సరైన గాడిలో పడిందని పేర్కొన్నారు. రేషన్ డీలర్లు గౌరవంగా బతికే సమయం ఆసన్నమైందని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అజీజ్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి చెప్యాల రాజు, పాల్గొన్నారు.

కోకాకోల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రానున్న సీఎం

నవతెలంగాణ-ములుగు



డిసెంబర్ 2న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండతిమ్మాపూర్‌లో నూతనంగా నిర్మించిన హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫాక్టరిని ప్రారంభించే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం ములుగు మండలం బండతిమ్మాపూర్ గ్రామంలో గల కోకాకోలా ఫ్యాక్టరీని సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంభంధించిన ఏర్పాట్ల గురించి ఫ్యాక్టరీ అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను చేయాల్సిందిగా సంభంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన గూడెల్లి కిష్టయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం మండల కాంగ్రెస్ శ్రేణులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, నాయకులు బైరి సంతోష్, పులి రమేష్, గూడెల్లి మల్లయ్య, గూడెల్లి రాజు, గూడెల్లి రమేష్, గూడెల్లి సుధాకర్, మంకాళి రాజయ్య, గూడెల్లి అరుణ్ పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెతో దిగొచ్చిన ఎంపీ డిస్టిలరీ యాజమాన్యం



నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్ శివారులో గల ఎంపీ డిస్టిలరీ కంపెనీలో గత కొన్నేండ్లుగా పనిచే స్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మినిమం వేజ్ ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం లేదని.. వెంటనే ఆ సౌకర్యాలు కల్పించా లని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు చేపడుతున్న విషయం విధితమే. ఈ నేపథ్య ంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు కంపెనీ యజమాన్యం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి.. చట్టపరంగా రావాల్సిన వేతనం ఇఎస్ఐ, పిఎఫ్, ఐడి కార్డులు చెల్లిస్తామని రాతపూర్వకంగా శనివారం హామీ ఇచ్చింద. దాంతో కార్మికులు సమ్మె విరమించారు. పోరాటాల ద్వారానే కార్మిక హక్కులు సాధించుకోవాలని.. కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని ఆ యూనియన్ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక యూనియన్ నాయకులు సత్యం, పోచయ్య, పెంటయ్య, బిక్షపతి, లక్ష్మణ్, సదానందంలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంతో ఇంట్లో వస్తువులు దగ్ధం



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక అంబేద్కర్ నగర్ 37వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన తొంటోళ్ల జ్యోతి ఇళ్లు అగ్ని ప్రమాదానికి గురి కావడంతో, విషయం తెలుసుకున్న ఫైర్ స్టేషన్ అధికారులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇంట్లో నిత్యవసర వస్తువులు, బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. వార్డు కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మీ ఆనంద్ తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులు, ఇతరత్రా సామగ్రి అందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వము దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి కచ్చితంగా న్యాయం చేకూరుస్థామనీ ఆమె అన్నారు.

రైతు పండుగలో పాల్గొన్న వర్గల్ రైతులు



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మహబూబ్ నగర్‌లో జరిగిన రైతు పండగ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ జరిగిన కార్యక్రమాన్ని తునికి ఖల్సా గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులు వీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని దృశ్య మాధ్యమంలో రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శేషశయన, ఏఈవో ధర్మేందర్, సంతోష్ కుమార్, సునీత, భారతి, సుప్రజ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్‌లో ఘనంగా రైతు పండుగ

-రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్ పై రైతుల హర్షం



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కారు అమలు చేస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని మార్కెట్ కమిటీ చైర్మెన్ పులి క్రిష్ణ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మెన్ క్రిష్ణ పరిశీలించి రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులో రైతు పండుగ సంబరాలు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, పులి సంతోష్, బోనాల మల్లేశం, పుల్ల పోచయ్య, మచ్చ కుమార్ తదితరులు ఉన్నారు.

30 అడుగుల భారీ శివలింగం



నవతెలంగాణ-గజ్వేల్

కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా రామాలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 30 అడుగుల భారీ శివ లింగాన్ని అత్యంత అద్భుతంగా చిత్రించిన శ్రీరామ ఏకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజును మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి దేవాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి అనంతరం ఆ శివలింగాన్ని తిలకించి రామకోటి రామరాజు కళా నైపుణ్యం అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య గారి శేఖర్, గోలి సంతోష్, గంగిశెట్టి వెంకటేశం వాసవి సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో 30 యాక్టు అమలు



జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

జిల్లాలో 30 యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు డిసెంబర్ 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సభలు సమావేశాలు నిరసనలు రాస్తారోకోలు ప్రజలు చేపట్టకూడదన్నారు. ప్రజా ప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు.

కార్యకర్త మృతదేహానికి నివాళ్లు



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఉమ్మడి కృష్ణాపూర్ ఖానాపూర్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఉప్పరి బాలకిష్టయ్య సాగర్ శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తనయులు బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు రోషన్ రెడ్డి ఖానాపూర్ గ్రామంలోని బాలకృష్ణ సాగర్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని భార్య, కుమార్తె, కుమారులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటు మండల తాజా మాజీ జడ్పీటీసి నర్సింహా రెడ్డి,మాజీ జిల్లా కో అప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్, అంజయ్య సాగర్, సివిల్ కాంట్రాక్టర్ యువనాయకులు ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగకు తరలిన రైతులు



నవతెలంగాణ-వట్‌పల్లి

మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం జరిగిన రైతు పండుగ విజయోత్సవాలకు మండల రైతులు తరలి వెళ్లారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆర్టీసీ బస్సులో వెళ్లారు.మాజీ ఎంపీటీసీ విట్టల్, సలీం, యాదయ్య, హబీబ్, నరసింహారెడ్డి, వెంకట్ గౌడ్, దశరథ్, కాజా, శ్రీహరి తదితరులు తరలి వెళ్లారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

రామ్‌తీర్థం గ్రామా నికి చెందిన రాజు పోగొట్టుకున్న రూ. 30వేల విలువగల మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి ఎస్సై రాజశేఖర్ శనివారంఅందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ.. పొరపాటున ఫోన్లు పోగొట్టుకుంటే.. వెంటనే సీఈఐఆర్ ఫిర్యాదు చేసుకో వాలన్నారు.తద్వారా ఆ ఫోన్లను గుర్తించి అందజేసే అవకాశం ఉంటుందన్నారు.

ముంగి రైతు వేధికలో రైతు పండుగ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహబూబ్‌నగర్‌లో చేపట్టిన రైతు పండగ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని వీక్షించారు. రైతు పండుగ ఆధునిక సాంకేతిక పద్ధతులపై తదితర అంశాలపై పాటించాల్సిన తీరు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి అభినాష్ వర్మ, ఏఈఓలు సాయిలు, సాయి కిరణ్ రెడ్డి, నాగేష్, మాధవి, సుమలత, సనిత్ రెడ్డి, నాయకులు రైతులు గంగ్వార్ బలరాం రెడ్డి, రత్నం, రమేష్, నాగేష్, నబి, వీరన్న పటేల్, సమీ తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగకు బయలుదేరిన రైతులు





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మహబూబ్ నగర్‌లో నిర్వహించిన రైతు పండుగకు గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రైతులు బయలుదేరి వెళ్లారు. శనివారం రైతు పండుగకు బయలుదేరే బస్సును గజ్వేల్ మండల ఏవో నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో రైతులకు గుర్తింపు లేదని, కేవలం కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గుర్తించారన్నారు. రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సన్నవడ్లకు బోనస్ అందజేసే ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఎలా మల్లేశం, కాటు రాజు, పూదరి లక్ష్మయ్య, ఎలా సత్యం, శ్రీరామ్ శ్రీనివాస్, గట్టు ఆంజనేయులు, ఉడుగుల బిక్షపతి, ఉడుగుల వెంకట్, కొత్తల్ల సత్తయ్య, గుర్రాల రాజయ్య, మార్కంటి పోచయ్య, శ్రీరామ్ చంద్రయ్య, ఎలా ప్రవీణ్, గడ్డం లింగం, తలారి రాజు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

మహబూబ్ నగర్ జిల్లా ఆమిస్తాపూరు రైతు పండుగ - రైతు సదస్సు,కార్యక్రమానికి గజ్వేల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి 50 మంది రైతులు తరలించినట్లు గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ తెలిపారు. శనివారం గజ్వేల్ ఐటీసీ కార్యాలయం నుంచి కేటాయించిన ఆర్టీసి బస్సులో బయలు దేరి వేల్లడం జరిగినది. ప్రత్యక్ష ప్రసారం మన గజ్వేల్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సాయంత్రం 4గంటలకు శనివారం వీక్షించడానికి అన్ని ఎర్పాట్లు చేయనైనది, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక గజ్వేల్ రైతు వేధిక నుండి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మార్కెట్ డైరెక్టర్లు నర్సింహా రేడ్డి, కరుణాకర్ రేడ్డి, యాదయ్య, గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ ,ఏడీఏ దుబ్బాక మల్లయ్య, ఎట నాగరాజ ఎఈఓ లు,రైతులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేద్దాం..



నవతెలంగాణ-రాయపోల్

డిసెంబర్ 1 న హైదరాబాద్‌లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బొల్లం రాజేష్, రాయపోల్ మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం ఆరెపల్లి, దౌల్తాబాద్ మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ మాలల గుర్తింపు కోసమే జాతిని ఏకం చేస్తున్నామని మాలల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారు. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు దోచుకుంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల్లో పోస్టులు వారికే వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై దేశ సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో కుట్రలు ఉన్నాయి.అలాంటి కుట్రలు మాలల్లో ఉండొద్దు అనేది మా లక్ష్యమన్నారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎక్కడ లేదని, దళితుల్లో విభజన తెచ్చే ప్రయత్నాలు చేయొద్దని కోరారు. మా మాల జాతి ఐక్యత కోసమే 2024, డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు సంఘం నాయకులు ఇంద్రాల పరశురాం, లక్ష్మణ్, నరేష్, సత్యం, చక్రి తదితరులు పాల్గొన్నారు.

సజ్మఖతున్ పేరు తొలగించి పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

రైతులకు పట్టాదారు కాలంలో సజ్మఖతున్ పేరు తొలగించి పట్టాలు ఇవ్వాలని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శనివారం అంతయగూడ గ్రామ రైతులు, వందమంది జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు అంతాయగూడ రైతులు ధర్నా చేసినారు.వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలం, సిద్దిపేట జిల్లా వాసులు రెవెన్యు గ్రామము తిగుల్ నర్సాపూర్ 0220.137, 138, 139, 149, 150, 151, 152, 153, 154, 155, 156, 162, 163. 164, 165, 166, 167 లలో సుమారు 1932 ఏడాది నుంచి తాతలు, తండ్రులు అప్పడి నుంచి ఇప్పడివరకు ఇ భూములలో సాగు చేసుకుంటు జీవనము గడుపుతున్నామన్నారు. రక్షిత కౌలుదారులుగా పట్టకాలంలో నిస్సర్ మొయిద్దీన్ (మక్తదర్) పేరు వస్తువున్నది తెలిపారు. జనాం (జాగిర్ధది) రద్దు చట్టం వచ్చినప్పటి సమయంలో కూడా సాగులోనే ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం కబ్జాలోనే ఉన్నామన్నారు. తర్వాత నటులతున్ అనే మహిళా కోర్టులో మా పైన దావా వేసినారు. మేము కోర్టుకు హాజరు కాకపోవడంతో ఎక్స్ పార్టీ చేయడమైనది అన్నారు. కోర్టు ఆర్డర్ కాపి ఆధారం చేసుకొని తహసీల్దార్ ఆఫీస్‌లో సమర్పించి ఆమె పేరును పట్టాను పట్టాదారు కాలంలో ప్రొసిడింగ్ నెం బీ/2789/2013 వచ్చిందని తెలిపారు. ఆమె పేరును పట్టాదారు కాలంలో నమోదు చేసుకోవడమైనది వారన్నారు. తర్వాత హై కోర్టుకు వేల్లండం జరిగింది తెలిపారు. కేస్ నం.ఏఎస్109/2015 హై కోర్టు మాకు ఆ డిగ్రీని సెట్ ఆసైడ్ చేస్తూ సిద్దిపేట కోర్టుకు పంపారన్నారు. సజ్మబతున్ (కేస్ నం.ఓఎస్/22/2009) కు వ్యతిరేకంగా నిజాముద్దీన్ నజ్మకతన్ వారసులు కాదని మాకు అనుకూలంగా లేద 27/04/2017 కోర్టు తీర్పు ఇవ్వడమైనది వారు పేర్కొన్నారు. అట్టి తీర్పు కాపిని జతపరుస్తూ మీకు తేది 03/07/2023 రోజున దరఖస్తూ దరఖాస్తు చేసినాము. ఇప్పటీ వరకూ మాకు పట్టా మార్పిడి చేయలేదన్నారు. మాకు న్యాయం చేయుటకొరకు 38ఈ లేదా 13-బీ తగినవిధంగా మాకు పట్టాలు ఇవ్వగలరని జిల్లాఅదనపు కలెక్టర్ కు మా గ్రామ రైతులు న్యాయం చేయాలని కోరారు.



గజ్వేల్ అధ్యాపకురాలుకు డాక్టరేట్



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు దొంతుల సుమలతకు చైతన్య డే టు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఈ డాక్టరేట్ ను డాక్టర్ సాత్విక్ రెడ్డి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చేతులమీదుగా ప్రధానం చేశారు. డాక్టర్ సుమలత ఇన్వెస్టిగేషన్ ఆఫ్ తరుము ఫిజికల్ ప్రాపర్టీస్ ఆఫ్ ద బైనర్ ఆక్టివేట్ సార్ ఆఫ్ హీరో వెరైటీ ఆల్కహాల్ డిఫరెంట్ ఆర్గానిక్ సాల్వెంట్స్ ఎట్ వేరియస్ టెంపరేచర్ అని అంశముపై పిహెచ్డి చేశారు. ఇందులోని అంశం వివిధ ద్రావణాలను బేధా ఉష్ణోగ్రత భేద పరిణామముల మిశ్రమం వలన ఔషధర రంగంలో పాత్రను మెరుగుపరిచే విధంగా పరిశోధన చేశారు. అంతేగాక హెల్త్ స్క్వేర్ ఫించర్ జర్నల్లో పరిశోధన పత్రాలు రచితమయ్యాయి. కళశాల అధ్యాపకులందరు సుమలత ను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్ డాక్టర్ వేణు డాక్టర్ జ్యోతి డాక్టర్ సరోజ అర్చన శ్రీధర్ శ్యామ్ రమేష్, అధ్యాపకులు అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్

వీక్షించిన రైతులు



నవతెలంగాణ-నార్సింగి

రైతు పండగ చివరి రోజు అయిన శనివారం సీఎం మహబూబ్ నగర్‌లో సభ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్త రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారినులు విజృంభణ, దివ్యల ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతుల కోసం ప్రత్యేక తెరతో ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల రైతులు, వివిధ పార్టీల నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, కాంగ్రెస్ మండల నాయకులు శంకర్ నాయక్, బాఖర్ పాషా, రవీందర్, ప్రభాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నార్సింగి

కుల వివక్ష అమానుషం, చట్ట రీత్యా నేరమని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం అన్నారు. శనివారం షేక్ కరీం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ మాసం నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని, ఇందులో ప్రజలకు రాజ్యాంగంలో వారికి కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. షేక్ కరీం మాట్లాడుతూ మనుష్యులందరూ సమానమని, కుల వివక్ష సరి కాదని, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించిందన్నారు. ఒకప్పుడు కుల వివక్ష విచ్చలవిడిగా దని, అంటరానితనం వల్ల బడుగు వర్గాల బ్రతుకులు దుర్భరమయ్యేవని, భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదని అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని, ప్రజలు చైతన్యవంతం అయ్యారని, ఇది శుభ పరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక ఏఎస్ఐ మాణిక్ ప్రభు మాట్లాడుతూ కుల వివక్ష చట్ట రీత్యా నేరమని, వివక్ష చూపిన వారి పై చట్ట పరమైన అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధి రాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్టుకు ఎంపికైన సెయింట్ మేరీస్ విద్యార్థిని



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ఈనెల 28,29, 30 తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారని కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. శనివారం పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా జరిగినటువంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులు సందర్శించడం జరిగిందన్నారు. ప్రదర్శించిన ప్రాజెక్టులలో రాష్ట్రస్థాయికి 20 ప్రాజెక్టను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టులలో సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ సీబీఎస్ఈ విద్యార్థి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ప్రజ్ఞాపూర్ కి చెందిన పదవ తరగతి విద్యార్థిని జూపల్లి మనస్విని ప్యాడి హార్వెస్టర్ అండ్ డ్రయర్ అనే ప్రాజెక్ట్ ఎంపికైందన్నారు. ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం వరి కోత, వడ్లను ఎండపెట్ట దానిలో ఉపయోగపడుతుందన్నారు. రైతులు వరి కోత చేసిన తర్వాత వడ్లను రోడ్లపై ఎండ ఎండపెట్టి అవసరం లేకుండా వాటిని మెషిన్ సహాయంతోనే ఎండబెట్టుకునేలాగా తయారు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి ప్రాజెక్టుకు ఎన్నికైన విద్యార్థిని గైడ్ టీచర్లు ఎమ్మెల్సీ రఘోతం రెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ ఫెయిర్ అధికారి శ్రీనివాస్, అభినందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మనం చేసే ప్రతి పనిలో సైన్స్ ఉంటుంది

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి
- ముగిసిన ఇన్‌స్పైర్, సైన్స్ ఎగ్జిబిట్‌ల ప్రదర్శన
- ఇన్‌స్పైర్‌లో 18, సైన్స్ ఎగ్జిబిషన్‌లో 14 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి



నవతెలంగాణ-సిద్ధిపేట

మనం చేసే ప్రతి పనిలో సైన్స్ ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన ఇన్‌స్పైర్ మనక్, సైన్స్ ఎగ్జిబిట్ల ప్రదర్శన శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎగ్జిబిట్‌లను ప్రదర్శించిన ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్సీ మాట్లాడుతు మనిషి నిద్ర లేచిన దగ్గర నుంచి మొదలు పెడితే రాత్రి పడుకునే వరకు సైన్స్ అవసరం ఉంటున్నారు. శాస్త్ర సాంకేతిక పరంగా ఏ దేశమైతే ముందుంటుందో, ఆ దేశం అభివృద్ధి చెందిన దేశంగా పరిగణిస్తారన్నారు. అంటే సైన్స్ ప్రతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పూర్వకాలంలో పావురాలతో సందేశాలు పంపించుకునే స్థాయి నుంచి ప్రస్తుతం వాట్సప్ మెసెజ్‌లు సెండ్ చేసుకునే వరకు వచ్చామంటే అదంతా సైన్స్ వల్లనేనన్నారు. ప్రతి విద్యార్థి మూఢ నమ్మకాలు వదిలే విధంగా నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఇన్‌స్పైర్ మనక్‌లో 188 ప్రాజెక్టులు ప్రదర్శించగా అందులో 18 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయన్నారు. అదేవిధంగా వైజ్ఞానిక ప్రదర్శనలోని 246 ప్రాజెక్టులకు గాను 14 రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. సీనియర్ విభాగంలో 7 ప్రాజెక్టులు, జూనియర్ విభాగంలో మరో 7 ప్రాజెక్టులు ఎంపిక య్యాయన్నారు. వివిధ మండలాల నుంచి 21 పాఠశాలల నుంచి 4 వేలకు పైగా విద్యార్థులు ప్రాజెక్టులను సందర్శించారని తెలిపారు. రాబోయే ఏడాది మరింత పెరగాలని ఆశించారు. విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని, నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ ఉనికి కోసమే దీక్షా దివస్

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

రాజకీయంగా ఉనికిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు నానా తంటాలు పడుతున్నారని, దిక్ష దివస్ చేపట్టారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. ఉద్యమకారులను అవమాన పరిచేల బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, కేసీఆర్ చేసిన దిక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని చెప్పుకోవడం బాధాకరం అని అన్నారు. అమర వీరులను గుర్తు చేయకుండా ఏమో సాధించినట్లుగా దిక్ష దివాసులు నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క అమరుని కుటుంబానికి కేసీఆర్ న్యాయం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులను, ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, పట్టణ కార్యదర్శి గ్యదారి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గాయాజుద్దీన్, నజ్జు ఫయాజ్ పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సిద్ధంగా ఉండాలి

- మండల విద్యాధికారి గజ్జల కనకరాజు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో డిసెంబర్ 4న నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో డిసెంబర్ 4న జరగబోయే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి, ఉన్నత పాఠశాలలో 6 వ, 9 వ తరగతిలకు సంబంధించి విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి ఈ సర్వేను నిర్వహిస్తారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు. పరీక్ష నిర్వహించడానికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సంజీవ్, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి మండలం.. చెరుకుకి కృతజ్ఞతలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట-భూంపల్లి మండలాన్ని పూర్తి స్థాయి మండలంగా ఏర్పడడానికి కృషి చేసిన కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ కొంపల్లిలోని వారి నివాసంలో కాంగ్రెస్ మండల నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఏర్పాటు కావడం లేదని ఎన్నిసార్లు ఉన్నత అధికారులకు ముఖ్యమంత్రికి వినిపించిన కానీ ప్రత్యేక మండలం ప్రకటించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, గాంధారి నరేందర్ రెడ్డి, అనంతుల శ్రీనివాస్, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, మిద్దెల స్వామి, కడదూరి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థినికి ప్రథమ బహుమతి



నవతెలంగాణ-మెదక్ డెస్క్:

మెదక్ జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో తూప్రాన్ గీతా విద్యార్థిని అఫీఫా ఫాతిమా (ఎనిమిదవ తరగతి) మొదటి బహుమతి సాధించింది. గణితం విభాగంలో "మ్యాథ్స్ మోడలింగ్" విభాగంలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొందారు. అనంతరం విద్యాశాఖ సైన్స్ అధికారులు ఆసిఫా ఫాతిమా రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.